తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
15 నవంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 151
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## రూ.5 వేల కోట్లతో
# ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు

గత పదేళ్లలో 5వేల పాఠశాలలు మూతపడ్డాయి

- విద్యాశాఖకు బడ్జెట్‌లో 7 శాతానికి పైగా నిధులు
- రాష్ట్రం ఏర్పడ్డాక తొలిసారి బాలల దినోత్సవం
- హాస్టళ్లలో ఫుడ్‌పాయిజనింగ్ జరిగితే చర్యలు
- ఎల్బీ స్టేడియంలో బాలల దినోత్సవంలో సీఎం రేవంత్



(తరంగాలు) హైదరాబాద్,

రూ.5వేల కోట్లతో రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మిస్తాం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇటీవలే హాస్టల్ విద్యార్థులకు ఇచ్చే డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచామన్నారు. రాష్ట్రంలో గత పదేళ్లలో 5వేల పాఠశాలలు మూతపడ్డాయి. బడ్జెట్‌లో 7 శాతానికి పైగా నిధులు విద్యాశాఖకు కేటాయించాం. ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించాలని పదోన్నతులు ఇచ్చాం, బదిలీలు చేశాం. 11,062 టీచర్ పోస్టులు -మిగతా 2 లో

## గ్రూప్-4 ఫలితాలు విడుదల

హైదరాబాద్,

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-4 ఫలితాలను వెల్లడించింది. 8,084 మందితో కూడిన ప్రొవిజినల్ జాబితాను విడుదల చేసింది. 2022 డిసెంబర్ 1న ఇచ్చిన నోటిఫికేషన్‌లో భాగంగా 8,180 పోస్టులకు గాను 9,51,321 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు కమిషన్ పేర్కొంది. పలు దఫాల్లో ధ్రువపత్రాల పరిశీలన అనంతరం ఈరోజు ఫలితాలు వెల్లడించింది. పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ ను సందర్శించాలని సూచించింది.



## తెలంగాణ అభివృద్ధికి వ్యతిరేకంగా
# కాంగ్రెస్, బీఆర్ఎస్

- పజలను తప్పుదోవ పట్టిస్తున్న రెండు పార్టీలు
- బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రచారం దుర్మార్గం
- ప్రధానికి స్వాగతం పలకని వారు మాకు పాఠాలు చెబుతారా
- మీడియా సమావేశంలో మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

(తరంగాలు) న్యూఢిల్లీ,

తెలంగాణ అభివృద్ధికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా కేసీఆర్, కేటీఆర్ తదితరులపై మండిపడ్డారు. గతంలో అధికారంలో ఉండగా ప్రధాన మంత్రి -మిగతా 2 లో

## ఫార్మా భూమి అని చెప్పి..
# ఫోర్త్ సిటీ కోసం యత్నం



- హైకోర్టును తప్పుదోవ పట్టిస్తున్న సీఎం రేవంత్
- లగచర్ల ఘటనతో రైతుల ఆగ్రహం బయటపడింది
- మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నేత కేటీఆర్

(తరంగాలు) హైదరాబాద్,

తెలంగాణ హైకోర్టును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తప్పుదోవ పట్టిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో భూముల ధరలు తగ్గాయని చెప్పారు. కాంగ్రెస్ మిగతా నాలుగు సంవత్సరాలు అధికారంలో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. లగచర్లలో ఉంది ఫార్మా భూమి అని హైకోర్టు కోర్ట్‌కు సీఎం రేవంత్ అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. బయటకు వచ్చి ఫోర్త్ -మిగతా 2 లో



## ఝార్ఖండ్‌లో బీజేపీదే అధికారం

సోరెన్ ఇంటికి వెళ్లడం ఖాయమన్న అమిత్ షా

రాంచీ,(తరంగాలు)

ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో హేమంత్ సోరెన్ సర్కారుకు ఓటమి తప్పదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇక్కడ బిజెపి కూటమి గెలవడం ఖాయమని అన్నారు. ప్రజలు బిజెపి ప్రభుత్వాన్ని కోరకుంటున్నారని అన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన నవంబర్ 23 రోజే సీఎం హేమంత్ సోరెన్ అండ్ కంపెనీకి వీడ్కోలు అన్నారు. -మిగతా 2 లో

## రైతుల ముసుగులో
# గులాబీ గుండాల అరాచకం



- దాడులతో అరచాకం సృష్టిస్తే కఠినంగా అణచివేస్తాం
- లగచర్లలో దాడిని ఉపేక్షించేది లేదు
- రైతులకు నష్టం చేసే ఉద్దేశ్యం లేదు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరిక

హైదరారాబాద్,(తరంగాలు)

రైతుల ముసుగులో కొంతమంది గులాబీ గూండాలు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శలు చేశారు. కుట్రపూరితంగా అధికారులను రైతులకు దూరం చేసే ప్రయత్నం కొంతమంది చేస్తున్నారని మండిపడ్డారు. గులాబీ గూండాల కుట్రలను -మిగతా 2 లో



## ప్రభుత్వంపై కొడంగల్ నుంచే వ్యతిరేకత

ఇలా ఎన్ని రోజులు అరెస్టు చేయిస్తాడో మేము చూస్తాం

కాంగ్రెస్‌కు ఓటేసినందుకు భూములు గుంజుకుంటావా..?

మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

హైదరాబాద్,

ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మి ఓటేసినందుకు ఇప్పుడు అనుభవిస్తున్నారని, రైతుల నుంచి బలవంతంగా ఇప్పుడు రేవంత్‌రెడ్డి భూములు -మిగతా 2 లో



## అధికారం కోల్పోవడంతో రెచ్చగొట్టే యత్నాలు

- ప్రబుత్వాన్ని కూల్చే కుట్రలో బీఆర్ఎస్ నేతలు
- డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క విమర్శలు

హైదరాబాద్,(తరంగాలు)

అధికారం కోల్పోయిన భారాస నేతలు ప్రజలను రెచ్చగొడుతున్నారని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మండిపడ్డారు. లగచర్ల ఘటనతో వారి కుట్రలు బట్టబయలు అయ్యాయని అన్నారు. అధికారం లేకపోవడంతో తట్టుకోలేక పోతున్నారని మండిపడ్డారు. ఉన్న ప్రభుత్వాన్ని కూల్చడం పైనే ఆ పార్టీ దృష్టి పెట్టిందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యం ఏంటో కేటీఆర్ -మిగతా 2 లో

# రూ.5వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు

(మొదటి తరువాయి)

భర్తీ చేశాం. టీచర్ పోస్టుల భర్తీ ద్వారా విద్యపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని నిరూపించామని సీఎం తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థుల కలలను నిజం చేయడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం ప్రసంగించారు. 'రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి బాలల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ భారత తొలి ప్రధానే కాదు.. దేశాన్ని ప్రపంచం ముందు గొప్పగా చూపించిన నేత అని,. నవీన భారత రూపశిల్పి నెహ్రూ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వర్సిటీలకు ఉపకులపతులను నియమించాం. విద్యా వ్యవస్థను బాగు చేసేందుకు విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశాం. ప్రభుత్వ టీచర్లకు ఉన్న అర్హత ప్రైవేటు ఉపాధ్యాయులకు లేదు. అయినా పిల్లలను ప్రభుత్వ బడులకు పంపించడానికి ఇష్టపడట్లేదు. ప్రభుత్వ బడుల ప్రతిష్ట పెంచే బాధ్యత టీచర్లదే. ప్రజాప్రతినిధులు గ్రామాల్లో విద్యార్థులను కలిసి సమస్యలు తెలుసుకోవాలి. నవంబర్ 14 నుంచి డిసెంబర్ 7 వరకు విజయోత్సవాలు నిర్వహిస్తున్నాం. అనుకున్న విధంగా బాలల దినోత్సవం రోజున ఉత్సవాలు ప్రారంభించాం అన్నారు. అధికారులు జిల్లాల్లో రెండు రోజుల పాటు పాఠశాలలను పర్యవేక్షించాలి. విద్యార్థుల సమస్యలు తెలుసుకోవాలి. హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యంతో మంచి అన్నం పెట్టాలి. దొడ్డు బియ్యం, కుళ్లిన కూరగాయలతో భోజనం పెడితే ఊరుకునేది లేదన్నారు. హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోతే జైలుకు పంపుతాం. గత సీఎంను ఏనాడైనా మీరు చూశారా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులను ఏనాడైనా చూశారా? ఈ రోజు మీ రేవంత్ అన్న మీతో చేయి కలిపాడా.. లేదా? దేశానికి ఆదర్శంగా ఉంటామని.. ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాబోమని విద్యార్థులు ప్రమాణం చేయాలని సీఎం కోరారు. ప్రభుత్వ హాస్టల్స్, గురుకులాల్లో ఇటీవల జరుగుతోన్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. విద్యార్థులు తినే ఆహారంలో కల్తీ జరుగుతోంది. విద్యార్థులు తినే భోజనంలో పురుగులు, బల్లులు వస్తున్నాయి. ఇక నుండి హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం పెట్టకపోతే జైలుకు పంపుతాం. విద్యార్థులకు గ్రీన్ ఛానెల్ ద్వారా కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వాలి. విద్యార్థులకు సన్నబియ్యంతో మంచి ఆహారం పెట్టాలి. ముఖ్యమంత్రి, మంత్రులు తినే సన్న బియ్యమే గురుకులాల విద్యార్థులకు భోజనం పెడుతున్నాం. ఎక్కడైనా విద్యార్థులకు దొడ్డు బియ్యం, కుళ్లిన కూరగాయలతో భోజనం పెడితే ఊరుకోం' అని సీఎం రేవంత్ రెడ్డి స్టాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్రంలో 60 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని.. ఈ విద్యార్థులే రాష్ట్ర భవిష్యత్ అన్నారు. ఇందులోనే కాబోయే ఇంజనీర్లు, డాక్టర్లు, ముఖ్యమంత్రులు ఉన్నారన్నారు. ఈ వేదికగా మీ కళల్ని ప్రదర్శించే అవకాశం నాడు ఇచ్చారా..? కానీ మీ రేవంత్ అన్న మిమ్మల్ని కలుసుకున్నాడు.. మీతో ఉన్నాడని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఫామ్ హౌస్‌లో పడుకున్న కేసీఆర్‌కు వినపడేలా విద్యార్థులు చప్పట్లు కొట్టాలని ఈ సందర్భంగా స్టూడెంట్స్‌కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పండగ పేరుతో సారా బుడ్లతో దొరికిన వారికి శిక్ష తప్పదని పరోక్షంగా కేటీఆర్‌ను హెచ్చరించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా భూమి అని చెప్పి..
# ఫోర్ట్ సిటీ కోసం యత్నం

(మొదటి తరువాయి)

సిటీ అంటున్నారని కేటీఆర్ విమర్శించారు.తెలంగాణ భవన్‌లో గురువారంమీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణ భవన్‌కు లగచర్ల భూసేకరణ గిరిజన కుటుంబాలు చేరుకున్నాయి. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉంటానని కేటీఆర్ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి సీట్ కోసం మంత్రులు ఎదురుచూస్తున్నారని కేటీఆర్ విమర్శలు చేశారు. నల్గొండ ,ఖమ్మం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి , మల్లు భట్టి విక్రమార్క సీఎం చైర్ కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ముందుగా తన సీట్ పోకుండా రేవంత్ రెడ్డి చూసుకోవాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలో భూముల ధరలు పెరిగాయని అన్నారు. ఏమైనా అభివృద్ధి చేస్తారేమోనని ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. 'లగుచర్ల ఇష్యూతో సర్కారు బంగపడింది. లగచర్లలో అరెస్టు అయిన వారిని పోలీసులు తీవ్రంగా కొట్టారు. కాంగ్రెస్ కార్యకర్తలను వదిలి పెట్టి బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేశారు . పోలీసులు ఘోరంగా ప్రవర్తిస్తున్నారు. మా నాయకుడు సురేష్ తప్పేం చేశారు. నరేందర్ రెడ్డినీ ఎందుకు అరెస్టు చేశారు. నాలుగేళ్లలో మేమే అధికారంలోకి వస్తాం. ఆంధ్రలో ఏం జరిగిందో తెలంగాణలో అదే జరుగుతది. బీఆర్ఎస్ నేతలపై బోగస్ కేసులు పెడుతున్నారు. అధికారులకు అంత స్వామి భక్తి పనికి రాదు. రేవంత్ పిచ్చోడు.. అసలు వదలం. బాధితులను ఢిల్లీకి తీసుకెళ్తాం. నేషనల్ హెచ్ఆర్సీలో ఫిర్యాదు చేస్తాం అని కేటీఆర్ హెచ్చరించారు.

## తెలంగాణ అభివృద్ధికి వ్యతిరేకంగా
# కాంగ్రెస్, బీఆర్ఎస్

(మొదటి తరువాయి)

రాష్ట్రానికి వస్తే స్వాగతం పలకలేని మొఖాలు ఇవాళ మేమేం చేయాలో చెప్తయా.. అని కిషన్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్ సర్టిఫికేట్ మాకు అక్కర్లేదని అన్నారు.గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లిస్తోందని విమర్శించారు. అందుకే బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రచారం చేస్తోందని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని... గవర్నర్ ఏ నిర్ణయం తీసుకోవాలన్నా లీగల్ ఒపీనియన్ తీసుకోవాల్సి ఉంటుందని ఈ క్రమంలో కొంత జాప్యం జరిగితే తొందరపాటుగా వ్యాఖ్యలు చేయడం సరికాదని, అంతమాత్రాన బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే చెప్పడం అవివేకమని కిషన్ రెడ్డి అన్నారు. అవినీతి ఎక్కడ జరిగినా విచారణ జరపాలన్నది తమ డిమాండ్ అని అన్నారు. కాళేశ్వరం మీద సీబీఐ విచారణకు డిమాండ్ చేశామని, సీఎం రేవంత్ రెడ్డి విచారణ కోరారా.. అని ప్రశ్నించారు. గవర్నర్ నిర్ణయం తీసుకోవాలంటే లీగల్ ఒపీనియన్ అనేది ఉంటుందని చెప్పారు. అమృత్ టెండర్లపై జరిగిన అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులోనూ తామే కోర్టుకు వెళ్లామని గుర్తు చేశారు. ప్రజలతో తప్ప ఏ పార్టీతో బీజేపీ ములాఖత్ కాలేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని సీరియస్ అయ్యారు. వైఫల్యాలను, అసమర్ధత నుంచి దృష్టి మళ్లించేందుకు రెండు పార్టీలు పోటీ పడుతున్నాయని, కేటీఆర్, కేసీఆర్ ఇచ్చే సర్టిఫికెట్లు తమకు అవసరం లేదని కిషన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రధాని మోదీ తెలంగాణకు వచ్చి ప్రాజెక్టులు ప్రారంభించడానికి వస్తే బయటకు రాని కేసీఆర్, కేటీఆర్‌కు మాట్లాడే అర్హత లేదన్నారు. కలెక్టర్ మీద దాడి తప్పు అని.. కానీ గ్రామస్తులపై అక్రమ కేసులు పెట్టడం కూడా సరికాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో జరిగిన ఘటన అని, ఆయన తన ప్రజలతో మాట్లాడాలని కిషన్ రెడ్డి సూచించారు. మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లలో బీజేపీ అధికారంలోకి రాబోతుందని, ఒక్క అవినీతి, కుంభకోణం ఆరోపణ లేకుండా బీజేపీ, శివసేన ప్రభుత్వ పాలన సాగిందని కిషన్ రెడ్డి అన్నారు. ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్‌లో బొగ్గు శాఖ, గనుల శాఖ విడివిడిగా పెవిలియన్లు ఏర్పాటు చేశామన్నారు. కోల్ ఇండియా ప్రపంచంలోనే 3వ అతిపెద్ద బొగ్గు ఉత్పత్తిదారని, ఇది ఏర్పాటు చేసి 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామన్నారు. బొగ్గు వెలికితీత ముగిసిన తర్వాత ఆ గనులను పర్యావరణానికి, ప్రజలకు ఉపయోగపడేలా ఎలా తీర్చిదిద్దాలి అన్న విషయంపై పనిచేస్తున్నామని చెప్పారు. బొగ్గు పరిశ్రమలో ప్రమాదాలు లేకుండా కార్మికుల క్షేమమే ప్రధాన ఎజెండాగా కార్యక్రమాలు రూపొందించామన్నారు. వచ్చే ఏడాది అక్టోబర్ వరకు కోల్ ఇండియా ఫౌండేషన్ డే ఉత్సవాలు

# రైతుల ముసుగులో గులాబీ గుండాల అరాచకం

(మొదటి తరువాయి)



రైతాంగం అర్థం చేసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజలను కాపాడుకున్నట్లే, అధికారులను కాపాడుకోలేకపోతే పని చేయడానికి ఏ అధికారి ముందుకు వస్తారని ప్రశ్నించారు. గురువారం గాంధీభవన్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియా తో మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా ఇదే పద్ధతి పాటించారా అని నిలదీశారు. రైతులను నష్టపెట్టాలన్నది తమ ప్రభుత్వ ఉద్దేశం కాదని మంత్రి పొంగులేటి అన్నారు. వారి సమస్యలను వినడానికి, పరిష్కరించడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని తెలిపారు. రైతుల ముసుగులో అధికారులను చంపే ప్రయత్నం చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. లగచర్ల సంఘటను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుందని అన్నారు. ఈ రోజు అధికారులపై దాడి జరిగినట్లుగానే ..రేపు రాజకీయ నాయకులు, ప్రజలపై దాడి జరిగితే ప్రభుత్వం ఉపేక్షించదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. వికారాబాద్ జిల్లాకు ఫస్ట్ మేజిస్ట్రేట్‌గా ఉన్న కలెక్టర్‌పైనే హత్యాయత్నం చేయడానికి కుట్ర పన్నారని ఆరోపించారు. అధికారుల మీద దాడి జరగడం మనమీద మనం దాడి చేసుకునట్లేనని అన్నారు. ఏం తప్పుచేశారని ఆనాడు ఖమ్మంలో మిర్చి రైతులకు సంకెళ్లు వేసి జైల్లో పెట్టారని ప్రశ్నించారు. మల్లన్నసాగర్‌లో రైతులను దేశద్రోహులుగా చిత్రీకరించారని ఆరోపించారు. పిల్లా, పాపా, ముసలి అనే తేడా లేకుండా రాత్రికి రాత్రి వారిని అరెస్ట్ చేసి సంకెళ్లు వేసిన సంగతి మరిచారా అని ప్రశ్నించారు. కేటీఆర్ నియోజకవర్గం సిరిసిల్లలో దళితులకు బేడీలు వేసిన సంగతి మరిచిపోయారా అని నిలదీశారు. లగచర్లలో ఆ పరిస్థితి లేదు కదా అని మంత్ర పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు.

# జార్ఖండ్‌లో బీజేపీదే అధికారం

(మొదటి తరువాయి)

ఝార్ఖండ్‌లో మలివిడత ఎన్నికల ప్రచారం సందర్భంగా దుమ్రిలో ఏర్పాటు చేసిన సభలో అమిత్ షా ప్రసంగించారు. అధికార దురాశ వల్లే ఝార్ఖండ్ ఏర్పాటును వ్యతిరేకించిన ఆర్జేడీ -కాంగ్రెస్ ఒడిలో హేమంత్ సోరెన్ కూర్చోవాల్సి వచ్చిందని మండిపడ్డారు. కశ్మీర్ భారత్‌లో అంతర్భాగమన్న అమిత్ షా.. ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని ఉగ్రవాదం నుంచి విముక్తి చేశారన్నారు. ఝార్ఖండ్‌లో చొరబాట్లను హేమంత్ సర్కార్ ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే చొరబాటుదారులను బహిష్కరిస్తామన్నారు. అనేక పరిశ్రమలు నెలకొల్పి.. ఒక్క యువకుడు కూడా వలస వెళ్లకుండా చూస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. హేమంత్ సోరెన్ గతంలో నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీని సైతం నెరవేర్చలేదన్నారు. భాజపా అధికారంలోకి వస్తే.. యువతకు నెలకు రూ.2వేలు నిరుద్యోగ భృతి కల్పించడంతో పాటు 2లక్షలకు పైగా ఖాళీ ఉద్యోగాలను పారదర్శకంగా భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు.

# అధికారం కోల్పోవడంతో రెచ్చగొట్టే యత్నాలు

(మొదటి తరువాయి)

చెప్పాలని భట్టి ప్రశ్నించారు. హైదరాబాద్‌లో మీడియాతో భట్టి మాట్లాడారు. 'నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడమే ప్రభుత్వ వైఫల్యమా అని నిలదీసారు. రైతు రుణమాఫీ చేయడం వైఫల్యమా అని నిలదీసారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెట్టడం ప్రభుత్వ వైఫల్యమా? ఫార్మా క్లస్టర్స్ విస్తరణను వ్యతిరేకించడం బుద్ధి తక్కువ పని అన్నారు. కక్షపూరిత రాజకీయాలకు మేం వ్యతిరేకం అన్నారు. ప్రతిపక్షంగా భారాస తన పాత్ర పోషించిందా చెప్పాలని నిలదీశారు. కులగణన చేస్తామని మాట ఇచ్చాం. దాని ప్రకారం చేసి చూపిస్తున్నాం. ఇది విప్లవాత్మక నిర్ణయం.. రాష్ట్రాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుంది. దేశానికి తెలంగాణ రోల్ మోడల్ కాబోతుంది. అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకునే ప్రశ్నలు తయారు చేశాం అని భట్టి విక్రమార్క అన్నారు.

# ప్రభుత్వంపై కొడంగల్ నుంచే వ్యతిరేకత



(మొదటి తరువాయి)

గుంజుకుంటున్నాడని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. లగచర్ల కేసులో అరెస్టయిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని హరీశ్‌రావు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రేవంత్ పగ ప్రతీకారంతో పట్నంను కుట్రపూరితంగా నరేందర్‌రెడ్డిని అరెస్ట్ చేయించారని ఆరోపించారు. కొడంగల్ నుంచే ప్రజాపాలన మీద తిరుగుబాటు మొదలైందని.. ఈ అరెస్ట్ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. మీకు ఓటేస్తే మేలు జరుగుతుందనుకుంటే పాపానికి.. లగచర్ల గ్రామం భూములను గుంజుకోవడమే నువ్వు చేసే మేలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. ఎక్కడ ఏం జరిగినా బీఆర్ఎస్‌పై పెడుతున్నారన్నారు. నిరుద్యోగులు, రైతులు, పోలీసులు స్వచ్ఛందంగా ధర్నా చేస్తే అది బీఆర్ఎస్ చేయించిందని రేవంత్ అంటున్నారని.. రేవంత్ సొంత నియోజకవర్గంలో తమ భూముల కోసం గిరిజనులు పోరాటం చేస్తే అది కూడా బీఆర్ఎస్ చేసిందనే అంటున్నారన్నారు. ప్రజలకు అన్యాయం జరిగితే పోరాడడం ప్రతిపక్షాలుగా మా బాధ్యత అన్నారు. మమ్మల్ని అక్రమంగా కేసులు పెట్టాలనుకుంటున్నావేమో .. మాపై కోపం ఉంటే మమ్మల్ని అరెస్ట్ చేయండి.. కానీ అమాయక గిరిజన రైతులపై కేసులెలా పెడతారని సీఎంని ప్రశ్నించారు. వెంటనే గిరిజన రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా ..? ప్రజాస్వామ్యమెక్కడుంది అంటూ నిలదీశారు. మల్లన్నసాగర్‌లో రేవంత్ రెండురోజులు నిరసన చేస్తే మేం అడ్డుకున్నమా.. ? అని ప్రశ్నించారు. అర్ధరాత్రి మహిళల చాతిమీద కాళ్లు పెట్టి అరెస్టులు చేయడం సరికాదన్నారు. ఈ ప్రజల తిరుగుబాటు ఆగదని.. రేవంత్‌ని గద్దె దించే దాకా నిద్రపోమన్నారు. మా ప్రభుత్వంలో 14వేల ఎకరాలు ఫార్మాసిటీ కోసం సేకరించామని.. అక్కడెందుకు ఫార్మాసిటీ కట్టరని ప్రశ్నించారు. ఇందిరమ్మ ముసుగులో దళితుల, గిరిజనుల భూములు గుంజుకుంటున్నారని.. ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన ఇప్పుడు కనిపిస్తోందన్నారు. రైతుల భూములు గుంజుకోవడమే ఇందిరమ్మ పాలన అని నిలదీశారు. రేవంత్ పాలన అదానీ, తమ్ముళ్లు, అల్లుళ్ల కోసమేనని.. బీఆర్ఎస్ పార్టీ దళిత, గిరిజనుల పక్షాన నిలబడుతుందని స్పష్టం చేశారు. కేటీఆర్‌పై సైతం కుట్రలు చేస్తున్నారని.. ఆ రోజు మల్లన్నసాగర్‌లో నీ మీద కేసులు పెట్టినమా అంటూ సీఎం రేవంత్‌ను హరీశ్‌రావు ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్దంగా వ్యవహరించామని.. నరేందర్ రెడ్డికి ఏ సంబంధం లేదన్నారు. రిమాండ్ రిపోర్ట్‌లో ఏముందో తెలియదని.. మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడానికి ఒక్క నిముషం ముందు ఒత్తిడి చేసి నరేందర్‌రెడ్డితో సంతకం చేయించారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి బడాబాబులపై ప్రేమ ఉందన్నారు. నరేందర్‌రెడ్డి ధైర్యంగా ఉన్నారని.. ఆయనకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుందన్నారు. ధర్మమే గెలుస్తుందని.. న్యాయస్థానంలో తమకు న్యాయం జరుగుతుందన్నారు. ఆయన నిర్దోషిగా బయటకు వస్తారన్నారు.

# నేటి బాలలే రేపటి బావి భారత పౌరులు ....

**-మండల పరిషత్తు అభివృద్ధి అధికారిణి శ్రీవాణి...**



**చెన్నారావుపేట,నవంబర్ 14(తరంగాలు):** నేటి బాలలే రేపటి బావిభారత పౌరులు అని అన్న నెహ్రూ మాటలను విద్యార్థులకు మండల పరిషత్తు అభివృద్ధి అధికారిణి శ్రీవాణి గుర్తుకు చేశారు. గురువారం చెన్నారావు పేట మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ చిల్డ్రన్స్ ఆర్గనైజేషన్ చైర్మన్ మహ్మద్ మైనుద్దీన్ ఆదేశాల మేరకు నర్సంపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి నర్మెట యాదగిరి ఆధ్వర్యంలో ప్రపంచ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పరిషత్తు అభివృద్ధి అధికారిణి శ్రీవాణి హాజరై మాట్లాడుతూ బాలల అభివృద్ధికి లభించే నాణ్యమై న ఆహారం,ఆరోగ్యం,విద్య , వైద్యం,వినోదం,కుటుంబ జీవ నం వంటి వాటి పై ఆధారపడి ఉంటుంది. భారదేశంలో రాజ్య గం చట్టాల ద్వారా బాలలకు ప్రత్యేక రక్షణలు కల్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల ను బలోపేతం చేయాలని, విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.కలాం ఫౌండేషన్ చైర్మన్ భాషిమియా మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో పిల్లలపై ఒత్తిడి,వేధింపులు దౌర్జన్యం లు,నిర్లక్ష్యం,అక్రమ రవాణా, వెట్టిచాకిరి లాంటివి ఆందోళన కలిగిస్తూన్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులకు,పాఠశాల అభివృద్ధికి నావంతు సహకారం అందిస్తానని తెలిపారు.హ్యూమన్ రైట్స్ అండ్ చిల్డ్రన్స్ ఆర్గనైజేషన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి నర్మెట యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రతి గ్రామం నుండి యువత ముందుండాలన్నారు. భారత దేశం అభివృద్ధిలో దూసుకెళ్తున్నప్పడికి బాలల హక్కుల రక్షణ లో ఆశించిన స్థాయిలో పురోగతి లేదన్నారు. విద్య అభివృద్ధి కి కీలకమైన విద్య హక్కు చట్టాన్ని తీసుకొచ్చారు అయినప్పటికీ ఎంతో మంది పిల్లలు విద్యకు దూరంగానే ఉన్నారు.దీంతో బాల్య వివాహాలు,బాల కార్మిక వ్యవస్థ ,లాంటివి పెరుగు తున్నాయన్నారు. కస్తూర్బా గాంధీ పాఠశాల స్పెషలాఫీసర్ మెట్టుపల్లి జ్యోతి మాట్లాడు తూ బాలల దినోత్స వం పురస్కరించుకుని బాలల యొక్క హక్కులు,చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతో మంది విద్యార్థులు విద్యాంభ్యసి స్తున్నారు. పేదరికాన్ని పక్కన పెట్టి విద్యలో ముందంజలో ఉన్నారు.పేద విద్యార్థుల ప్రభుత్వ పాటశాలల్లో చేర్పించి విద్యార్థుల భవిష్యత్తు కు పునాదుల వేయాలని అన్నారు.అనంతరం క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థు లకు బహుమతులు అందజే శారు.ఈ కార్యక్రమంలో కలాం ఫౌండేషన్ ఉపాధ్యక్షులు అశోక్,ఉపాధ్యాయిలు పల్లవి ,రాజ్యలక్ష్మి ,యశోద,తేజస్విని రజిని సుజాత, కవిత , పి ఈ టిలు, నరసింహస్వామి, మంజుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# న్యుమోనియా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సరోజ...**



**చెన్నారావుపేట,నవంబర్14 (తరంగాలు):** చిన్న పిల్లలకు న్యుమోనియా వ్యాధి వ్యాప్తి చెందకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు.గురువారం ఆయుష్మన్ ఆరోగ్య శివిర్, సాన్స్ కార్యక్రమంలో భాగంగా సూరిపల్లి గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో చిన్న పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సరోజ మాట్లాడుతూ ముఖ్యంగా చంటి బిడ్డలకు చల్లని ఆహార పదార్థాలు, చల్లని పానీయాలు ఇవ్వకుండా ఉండాలని సూచించారు.చలికాలం ఉదయం సాయంత్రం గాలిలో తేమ శాతం ఎక్కువగా ఉన్న సమయంలో బయట తిరుగకుండ చూడాలన్నారు. కాచి వడపోసిన నీటిని తాగించాలని అన్నారు. బయటకు వెళ్ళే సమయంలో మాస్క్ లేదా తెల్లని చేతి రుమాలు మూతికి,ముక్కుకి కట్టాలని సూచించారు. పిల్లలు దగ్గు,జ్వరం,ఆయాసంతో బాధ పడితే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ కీర్య,రెండవ ఏఎన్ఎం సుధారాణి,అంగన్వాడి టీచర్లు స్వరూప,నిర్మల,సాంబలక్ష్మి, పులమ్మ,ఆశా కార్యకర్తలు కరుణ, హైమ,అరుణ,శ్రీలత పాల్గొన్నారు.

# కొమ్ము ముత్తమ్మ కుటుంబానికి సమ్మి గౌడ్ చిలువేరు పరామర్శ

**-50 కేజీల బియ్యం, నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు అందజేసిన సమ్మిగౌడ్ ఫౌండేషన్**



**కేసముద్రం,నవంబర్ 14, (తరంగాలు):** కేసముద్రం విలేజ్ గ్రామం లో చైతన్య నగర్ కాలనీకి చెందిన కొమ్ము ముత్తమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ముత్తమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్.అనంతరం వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేసి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు సమ్మి గౌడ్ చిలువేరు...ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య,కొండేటి కళాధర్,పబ్బతి ప్రశాంత్ గౌడ్,కొమ్ము రాహుల్, రవి,జల్లంపల్లి,కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మాసాడి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్,గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఎన్నమాల మహేందర్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు అజ్మీర రమేష్,పెండ్యల లక్ష్మణ్,కీర్తి సుధాకర్,పందుల సారయ్య,ఎస్.కె యాకూబి,ఎండి మైబూబి,వల్లందాసు మురళి,కొమ్ము రామకృష్ణ,కొమ్ము మధు,కొమ్ము భరత్, ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ...

**కేసముద్రం,నవంబర్ 14, (తరంగాలు):** ఇనుగుర్తి మండలం లోని కోమటిపల్లి ఉన్నత పాఠశాలలో గురువారం నాడు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో హాజరైన పాఠశాల ఏఎంపిసి చైర్మన్ కొట్టం చామంతి యాకమూర్తి, పాఠశాల నుండి నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష రాబోతున్న విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేయడంతో పాటు విద్యార్థులందరికీ చాక్లెట్స్, మిఠాయిలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను అనునిత్యం ప్రోత్సహిస్తూ వారికి స్కాలర్షిప్ పరీక్షలకు ప్రత్యేక తరగతులు తీసుకుంటూ వారిని సన్నద్ధం చేస్తున్న ఉపాధ్యాయ బృందంను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేసిన చామంతి



యాకమూర్తి గారికి ధన్యవాదాలు తెలుపుతూ, విద్యార్థులు మంచిగా చదివి స్కాలర్షిప్ సాధించాలని తెలిపారు. ఈ సందర్భంగా హాజరైన గ్రామస్తుడు, విద్యాభిలాషి కూరెల్లి సతీష్, మాట్లాడుతూ చదువు ద్వారానే ఎంతటి ఉన్నత స్థాయికైనా చేరుకోవచ్చని , ఎవ్వరు దొంగలించలేని అత్యంత విలువైన ఆస్తి చదువు మాత్రమేనని తెలుపుతూ ఈ సంవత్సరం పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా మెటీరియల్ సామాగ్రి తాను అందిస్తానని సభాముఖంగా ప్రకటించారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మంచి రుచికరమైన ప్రత్యేక వంటకాలను వండి మధ్యాహ్నం భోజనంగా అందించిన పాఠశాల వంట సిబ్బంది మేరుగు శైలజ , పొన్నం ఉమలను ఉపాధ్యాయబృంధం మరియు అతిధులు అభినందించారు. విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయడంతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం అందరికీ స్వీట్లు, బిస్కెట్లు, మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇల్లెందుల నరేందర్, దామెరుప్పుల దయాకర్, రుద్రపాటి రాజయ్య మద్ది మాధవ్, బలరాం, ఎల్పుకొండ మధుకర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య ను సన్మానించిన

**-మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) నాయకులు**



**వర్ధన్నపేట ప్రతినిధి,నవంబర్ 14 (తరంగాలు):** వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన నరకుడు వెంకటయ్య ను మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) నాయకులు మిద్దెపాక రవీందర్,జన్ను రాములు, మారపల్లి ఎల్లయ్య,వల్లందాస్ కుమార్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) నాయకులు మాట్లాడుతూ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గా మాదిగ జాతికి మొట్టమొదటిసారి అవకాశం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.మండలంలోని మాదిగల జాతి పక్షాన పెద్ద ఎత్తున సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించుకుంటామని తెలిపారు.

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి



**-విద్యార్థులకు బ్యాడ్ టచ్ గుడ్ టచ్ పై అవగాహన కల్పించాలి**

**-వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రి ఆర్ఎంవో విజయ్**

**వర్ధన్నపేట ప్రతినిధి,నవంబర్ 14(తరంగాలు):** విద్యార్థుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు శ్రద్ధ చూపాలని వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రి ఆర్ఎంఓ విజయ్ సూచించారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో డెంటల్ వైద్యులు భరత్ రెడ్డి, అపర్ణల ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ఎంవో విజయ్ కుమార్ హాజరై హెల్త్ క్యాంపును ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాద రమేష్ అధ్యక్షతన



ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్ ఎం ఓ డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ మొదటగా చిన్న పిల్లలకు పిల్లల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు ఆరోగ్యం పై అవగాహన కల్పించడం శు భసూచకం అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. దంత వైద్య నిపుణులు భరత్ రెడ్డి, అపర్ణలు మాట్లాడుతూ చిన్నపిల్లలు నోటి పరిశుభ్రతను పాటించాలన్నారు. పాల దంతాలు దంత క్షయానికి గురికావటం సాధారణం అన్నారు. ప్రాథమిక దశలో పాల దంతాల వ్యాధులను గుర్తించటం వల్ల శాశ్వత దంతాలకు ముప్పు ఉండదన్నారు. చిన్నతనంలోనే దంత సమస్యల ంపట్ల పెద్దలు దంత వైద్యుని వద్ద చూపిస్తే శీస్త్రీయ దృక్పధం అలవడుతుందన్నారు. చాలా మంది పిల్లలకు పిప్పిల్లెళ్ళు, పాలపళ్ళ సమువ్వలు, చిగుళ్ల సమస్యలు గుర్తించామని వారిని ఏరియా హాస్పిటాలకు రిఫర్ తీసుకుని వైద్యం అందించటం జరుగుతుతన్నారు.ప్రతీ ఒక్కరూ దంత పరీక్షలు చేసుకునేటట్లు ప్రోత్సహించాలని కోరారు. పిల్లల వైద్య నిపుణులు శైలజ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనంలో నుండే గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి అగైత్యాలు జారుగాకుండా జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. బ్రేక్ ఫాస్ట్ (అల్పాహారం) పల్లలకు బ్రెయిన్ ఫుడ్ అని,ఉదయమే బ్రేక్ ఫాస్ట్ చేయడం వల్ల కళ్ళు తిరిగి పడిపోవడం లాంటి సమస్యలు అధిగమించవచ్చు అన్నారు.పౌష్టిక ఆహారం తీసుకునేటట్లు చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బ్యులా బెట్రీస్,రాజ కుమారి, అనిత, రహీం,శ్రీనివాస్,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# బాలల సంరక్షణ అందరి బాధ్యత





## -జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ ఆర్ని, నవంబర్ 14 (తరంగాలు):** బాలల సంరక్షణ అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.గురువారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లా కేంద్రంలోని బాలసదనాన్ని సందర్శించి, అక్కడున్న పిల్లలతో బాలల దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు.ముందుగా బాల సదనంలోని శిశు గృహా ను సందర్శించి అక్కడ ఉన్న పిల్లలు,వారి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను బాలసదనం మేనేజర్ దుర్గా భవాని ,జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణిని అడిగి తెలుసుకున్నారు. నవజాత శిశువు మొదలుకొని చిన్నపిల్లలకు ఎలాంటి జబ్బులు సోకకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని,తల్లి లేని పిల్లలకు పాలు పట్టించేందుకుగాను ప్రత్యేక చర్యలు చేపట్టాలని,డాక్టర్లు ఇచ్చిన సలహా ప్రకారం చిన్నపిల్లలకు పాలు పట్టాలని, నిర్దేశిత వేడిమిలో పాలను ఉంచాలని,ఇందుకు డీ ఫ్రీజర్ ను ఏర్పాటు చేస్తానని,దాని ద్వారా పిల్లలకు ఇచ్చే పాలు జాగ్రత్తగా ఉష్ణోగ్రతలు నిర్వహించి





తాగించాలని, పిల్లలకు నిరంతరం డాక్టర్ పర్యవేక్షణలో తనిఖీలు నిర్వహించాలని, విటమిన్లు, అలాగే టీకాలను సకాలంలో ఇప్పించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా శిశువిహార్ లో చేరిన పిల్లల పర్సనల్ రిజిస్టర్ లను ఆమె తనఖీ చేశారు.అనంతరం బాలసదనం లో ఉన్న పడావ్ పాఠశాల విద్యార్థుల బాలల దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు చాక్లెట్లు, కేక్, బహుమతులను పంచిపెట్టారు.అక్కడి విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారి అలవాట్లు ,ప్రతిరోజు పాటించే టైం టేబుల్, మెనూ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.పిల్లలు చిన్నప్పటినుండే బాగా చదువుకోవాలని,టీవీ చూడవద్దని,తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని బోధించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఆట పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బాల సదనం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి అధ్యక్షులు చింతా కృష్ణ, జిల్లా బాలల సంరక్షణ అధికారి కే. గణేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ మార్కెట్ యార్డ్ కు పాలకవర్గాన్ని నియమించక పోవడంలో

## -అంతర్యమేందో.. లింగంగౌడ్

## -మార్కెట్ కమిటీ చైర్మన్ గా బీసీలకే అవకాశం కల్పించాలి



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 14(తరంగాలు)** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్న ఇంతవరకు మిర్యాలగూడ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు పాలక వర్గాన్ని నియమించడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారో అర్థం కావడం లేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. దేశంలోనే అత్యధిక రైస్ మిల్లులున్న ప్రాంతంగా మిర్యాలగూడ ప్రసిద్ధిగాంచిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి నేటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 113 మార్కెట్ యార్డ్ లకు పాలకవర్గాలను నియమించారని గుర్తు చేశారు. జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీలకు మిర్యాలగూడ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా అవకాశం కల్పించాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**కేసముద్రం, నవంబర్ 14, (తరంగాలు):** మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో గురువారం బాలల దినోత్సవం సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ప్రతిరోజు స్కూల్ యూనిఫామ్ ధరించి, పుస్తకాలు చేతబట్టి పాఠశాలకు వచ్చే విద్యార్థులు, ఉపాధ్యాయుల వేషాధారణతో పాఠశాలకు వచ్చి విద్యార్థులకు విద్యాబోధన చేయడం ఎంతో ఆకట్టుకుంది.బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, చాచా నెహ్రూకు పిల్లలంటే చాలా ఇష్టమని, పిల్లల హక్కుల కోసం ఎంతో కృషి చేశారని, అందుకు ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవం గా జరుపుకుంటామన్నారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవం లో డీఈవోగా జాటోత్ నందిని, కరస్పాండెంట్ గా చీకటి ప్రేమ్ కుమార్, ప్రిన్సిపల్ గా కాసాని హరీష్, ఎంఈఓ గా ఎడవల్లి రిత్విక్ రెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గడ్డమీద నవీన్ కుమార్, ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# తీవ్ర అనారోగ్యంతో వ్యక్తి మృతి



**కేసముద్రం, నవంబర్ 14, (తరంగాలు ):** అనారోగ్యంతో రక్త వాంతు చేసుకొని కేసముద్రం రైల్వే స్టేషన్ ఆవరణంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది. కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం గూడూరు మండలం రాజానపల్లి గ్రామం కాలనీ తండా కు చెందిన ధరావత్ రవీందర్ (27) అను వ్యక్తి గత కొంత కాలంగా టీబీ జబ్బు తో బాధపడుతు గుంటూరు లో ఒక హాస్పిటల్ లో చికిత్స చేయించుకుంటున్నాడు.ఇదే క్రమంలో 13.11.2024 రోజున ఉదయం సమయంలో గుంటూరు వెళ్లి చికిత్స చేయించుకొని వస్తూ గురువారం రోజున ఉదయం సమయంలో కేసముద్రం రైల్వే స్టేషన్ లో దిగి అస్వస్థతో బాధపడుతూ స్టేషనులో రక్త వాంతులు వస్తుండగా బయటకి వచ్చి కూర్చొని రక్తం కక్కుకొని అక్కడే మరణించాడు.ఇట్టి విషయం బంధువుల ద్వారా మృతుడి భార్య అయిన అనుష తెలుసుకొని వచ్చి పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేయనైనదనీ మురళీధర్ రాజ్ తెలిపారు.

# సి సి రోడ్ పనులు ప్రారంభం



**తరంగాలు ప్రతినిది జఫర్గడ్ :** మండలంలోని తీగారం గ్రామానికి ఎస్ డిఎఫ్ నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు&వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,స్టేషన్ ఘనపూర్ స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి&స్టేషన్ ఘనపూర్ ఇంచార్జి సింగపురం ఇందిరా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ. సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జిట్టబోయిన గోపాల్, మాజీ ఉపసర్పంచ్ కలకోట అనిల్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఏ ఈ రామకృష్ణ , వర్క్ ఇన్స్పెక్టర్, నాగరాజు సీనియర్ నాయకులు గోనె యాదగిరి, అనుముల సంపత్,కడారి బిక్షపతి, కలకోట స్వామి, సముద్రాల కుమారస్వామి, సింగపురం అశోక్,నర్సింగోజు రాఘవులు,ఎన్నకూస గట్టుమల్లు, తౌటి శంకరయ్య, తౌటి హరి, అన్నా రెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు


## -మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో




**కేసముద్రం, నవంబర్ 14, (తరంగాలు):** గురువారం కేసముద్రం మండల కేంద్రంలో గాంధీ సెంటర్ నందు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు దశ్రు నాయక్,బండారు దయాకర్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల మురళి,దమరకొండ ప్రవీణ్,మార్కెట్ డైరెక్టర్ ఆయుబ్ ఖాన్, మాజీ ఉప సర్పంచ్ భనోత్ వెంకన్న,మైనార్టీ మండల అధ్యక్షుడు రఫీ ఖాన్,తరాల సుధాకర్,ఎండీ తాజొద్దీన్,పోకల శ్రీనివాస్,గ్రామ కమిటీ అధ్యక్షులు పోలేపల్లి వేంకట్ రెడ్డి,జల్లె యకబ్రం, ప్రతాప చారి,ఎండీ రషీద్ ఖాన్, బదవత్ శంకర్,ఎండీ నవాజ్ అహ్మద్,వెలిశాల కమల్, బదవత్ సుమన్,నయీం,రామచందర్,బల,హనుమ,ఎండీ అలీం, మద్ది శ్రీనివాస్ రెడ్డి,కళాధర్,బాధ్య,బల్మోహన్, ఉప్పునుతల శ్రీను,గొట్టం రమేష్,సురేష్,ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

## -బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య



**జఫర్గడ్, నవంబర్ 14(తరంగాలు):** హనుమకొండ ఎన్జీఎస్ కాలనీలో రెడ్డి మ్యారేజ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వరికుప్పుల అనసూయ- శంకరయ్య కుమారుడు అశోక్- రవళి వివాహ మహోత్సవానికి స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చేరికలతో జోరుమీదున్న బీజేపీ

## -జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**నల్లబెల్లి,నవంబర్14 (తరంగాలు):** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన పార్టీ సంస్థాగత ఎన్నికల పర్వం-2024 మండల స్థాయి కార్యక్రమం నల్లబెల్లి మండల కేంద్రంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరైయారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు నల్లబెల్లి మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి కృషి చేసిన ప్రతీ కార్యకర్తకి కృతజ్ఞతలు తెలియజేశారు. వందమందిని బిజెపిలో సభ్యులుగా చేర్పిన వారు క్రియాశీల సభ్యులుగా అర్హులన్నారు.రూ.100 ఆన్లైన్ లో చెల్లించి క్రియాశీల సభ్యులుగా చేరాలనని చెప్పారు.నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాలతో పోలిస్తే నల్లబెల్లి మండలంలో మాత్రమే బిజేపీ పార్టీలోకి ఎక్కువ చేరికల చేసినందుకు అభినందనలు తెలియజేశారు.ఇదే ఉత్సాహంతో పని చేస్తూ ముందు జరగబోయే పార్టీ సంస్థాగత ఎన్నికల పర్వాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంస్థాగత ఎన్నికల మండల ఇన్చార్జి అజ్మీరా శ్రీనివాస్, నర్సంపేట కాంటెస్టెడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు,పార్లమెంటు కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి , ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, మండల ప్రధాన కార్యదర్శులు బొచ్చు వేంకటేశ్వరరావు, తడుక వినయ్ గౌడ్,మండల సీనియర్ నాయకులు వల్లె పర్వతాలు, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు,యువ మోర్చ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రవితేజ కుటుంబానికి ఆర్థిక చేయూత

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆలేరు ఆర్సీ, నవంబర్ 14(తరంగాలు):** ఆలేరు కు చెందిన రాపోలు ప్రకాష్ కుమారుడు రవితేజ రోడ్ ప్రమాదంలో మృతి చెందాడు.గురువారం బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రూ. 5వేలు అందజేసి అండగా నిలిచారు..వీరివెంటా ఆలేరు టౌన్ ప్రసిడెంట్ ఏజాజ్, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్ రాజు, మాజీ ఎంపిటిసి పిక్క శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI. TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# భగవాన్ బిర్సా ముండా జయంతిని ఘనంగా నిర్వహించాలి

**-పాలకుర్తి విజయ్ కుమార్**



**నర్సంపేట ఆర్సి,నవంబర్ 14 (తరంగాలు):** భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని నవంబర్ 15 (నేడు శుక్రవారం రోజు)న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలని వరంగల్ జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు.నర్సంపేట పట్టణంలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గిరిజన సమాజానికి ఆయన చేసిన సేవలను స్మరించుకోవాలని, పీసా చట్టం మరియు ఫారెస్ట్ రైట్ యాక్ట్, ఎఫ్ ఆర్ ఏ లపై ఆదివాసి గిరిజన ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.భగవాన్ బిర్సా ముండా జననం 1975 నవంబర్ 15న జన్మించడం జరిగింది.బ్రిటిష్ వలస వాదులపై తిరుగుబాటుగా సాగి భారతీయ స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న యోధుడు బిర్సా ముండా పేరును అత్యంత గౌరవంతో ప్రస్తావిస్తారు.బిర్సా ముండా 1875 నుండి బీర్సా భగవాన్ భారతీయ అటవీ జాతుల స్వతంత్ర సమరయోధుడు, జానపద నాయకుడు ఇతడు మూండజాతికి చెందినవారు. 19వ శతాబ్దపు చివరి రోజుల్లో నేటి బీహార్ జార?ండ్ అటవీ ప్రాంతాల్లో బ్రిటిష్ కాలంలో జరిగిన మిలిటరీ ఉద్యమానికి సారధ్యం వహించాడు.22 ఏళ్ల వయసులో 1897లోనే బ్రిటిష్ వారిపై యుద్ధం ప్రకటించారు. తద్వారా భారత స్వతంత్ర ఉద్యమంలో చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయాడు.ఇతడి గౌరవార్థం భారతీయ పార్లమెంటులో నీ సెంట్రల్ హాల్లో ఆయన చిత్రపటం ఉంది. ఈ విధంగా సత్కరించబడిన ఏకైక నాయకుడు బిర్సా ముండా అని పాలకుర్తి విజయ్ కుమార్ కొనియాడారు.నవంబర్ 15న బిర్సా ముండా జయంతిని ఘనంగా నిర్వహించాలని ఆయన ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు

**-ముఖ్య అతిధిగా కేయం ప్రతాప్ గౌడ్**



**కుత్బుల్లాపూర్ తరంగాలు** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందానగర్ లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో మేనేజ్మెంట్ నిర్వహించిన బాలల దినోత్సవం వేడుకలకు వారి యొక్క ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేయం ప్రతాప్ గౌడ్ విచ్చేసి వేడుకలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ... స్వాతంత్ర సమరయోధుడు మన భారతదేశ మొట్టమొదటి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు. బాల బాలికలు అంటే నెహ్రూ కు అమితమైన ప్రేమ ఆప్యాయతలు ఉండేవి కనుక ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్, కరస్పాండెంట్ ఉపాధ్యాయురాళ్లు, పాఠశాల విద్యార్థులు, స్కూల్ మేనేజ్మెంట్ , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు




**నర్సంపేట ఆర్సీ, నవంబర్14(తరంగాలు):** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు సీఎం సహాయని చెక్కులను పంపిణీ చేశారు.నర్సంపేట నియోజకవర్గ పరిధిలోని నాచినపల్లి గ్రామానికి చెందిన వారు అనారోగ్యంతో ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గ్రామ అధ్యక్షుడు నగరబోయిన చిన్న నరసయ్య కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ చెన్నూరి కిరణ్ రెడ్డీ, సోసిటీ వైస్ ఛైర్మెన్ జి. ధర్మారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మదాసి సాంబయ్య, మండల బంగారం,బిసి సెల్ ఉపాధ్యక్షులు మట్ట పెద్ద రమేష్,మండల బ్లాక్ యూత్ అధ్యక్షులు బి. భరత్ రెడ్డీ, సీనియర్ నాయకులు ఎస్. ప్రభాకర్, పి. బుచ్చిరెడ్డి, కె. నరసింహారెడ్డి,వాటర్ ప్లాంట్ చైర్మన్ కె. చెంద్రమోగిలి, జె.సురేష్, జి. మురారి,పొదిలా సాగర్,సతీష్,తిరుపతి,యం. రవీందర్ రెడ్డీ,కె. అశోక్,కె. వీరయ్య,మండల,గ్రామ ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రియాశీల సభ్యత్వ కార్యచరణ సమావేశం నిర్వహించిన బిజెపి

**-మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాద్ ఆధ్వర్యంలో**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో క్రియాశీల సభ్యత్వ కార్యచరణ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల శేఖర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రతి బూతులో కనీసం వందమంది సభ్యత్వం చేయాలని చేసిన వారికి క్రియాశీల సభ్యత్వం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య,జిల్లా స్పోప్ పర్సన్ బొబ్బిలింద్రారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ, కిసాన్ మోర్చా మండలఓ

# విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ

**-కీ.శే.తొగరు విజయా-గోవర్ధన్ రెడ్డి దంపతుల జ్ఞాపకార్థం అందజేత..**


**-చెన్నారావుపేట పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి....**



**చెన్నారావుపేట,నవంబర్ 14(తరంగాలు):** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి గ్రామీణ స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలకు క్రీడల్లో ఎదగాలని చెన్నారావుపేట పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి అన్నారు.కీ.శే.తొగరు విజయా-గోవర్ధన్ రెడ్డి దంపతుల జ్ఞాపకార్థంగా వారి కుమారుడు చెన్నారావుపేట పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి ఆర్థిక సహాయకారంతో మంద నరేష్ ఆద్వర్యంలో మండలంలోని తిమ్మరాయినిపహాడ్ పాఠశాల విద్యార్థులకు ఆట వస్తువులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగోతు శౌరీలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి మమత,కొమ్ముల కిరణ్, మినుముల నరేష్, మొలుగూరి బాను, మహమ్మద్ రజాక్, మోతే ఈశ్వర్ గ్రామ యువకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి వచన కవితల పోటీలో ఉప్పరపల్లి విద్యార్థి హరిప్రియకు ద్వితీయ బహుమతి





**చెన్నారావుపేట, నవంబర్ 14(తరంగాలు):** రాష్ట్ర స్థాయి వచన కవితల పోటీలో ద్వితీయ బహుమతి సాధించిన ఉప్పరపల్లి విద్యార్థిని హరిప్రియ,గైడ్ టీచర్ కొండి మాధవిలను హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో జ్ఞాపిక, సర్టిఫికెట్ ,నగదు బహుమతితో ప్రముఖ కవి అందెశ్రీ,తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్మన్ అలేఖ్య పుంజాల సన్మానించారు.తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వచన కవితల పోటీలలో వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కల్లెపు హరిప్రియ ద్వితీయ బహుమతి సాధించింది.గైడ్ టీచరుగా ఉప్పరపల్లి ఆంగ్ల ఉపాధ్యాయురాలు కొండి మాధవి వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి వచన కవిత పోటీలో ద్వితీయ బహుమతి పొందిన కళ్ళెపు హరిప్రియను,గైడ్ టీచర్ కొండి మాధవిని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం తేజావత్ జయతో పాటు ఉపాధ్యాయులు సునీత,రాగి శశిధర్, కె సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి,ఎల్ మొగిలి, జి సుందర్, వర్దెల్లి సతీష్ కుమార్,రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న అభినందించారు.

# ఘనంగా పండిత్ జవహర్ లాల్ జయంతి వేడుకలు




**రఘునాథపల్లి, నవంబర్14,(తరంగాలు)** నవభారత నిర్మాత భారతరత్న అవార్డు గ్రహీత భారత తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి బాలల దినోత్సవం పురస్కరించుకొని కంచనపల్లి ప్రాథమిక పాఠశాలలో నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన భారతదేశానికి చేసిన సేవలను స్మరించుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో భాగంగా రాపోలు పృథ్వీ జన్మదినమును పిల్లల సమక్షంలో జరుపుకోని పిల్లలకు పండ్లు బిస్కెట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమములో పాఠశాల ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు గ్రామస్తులు రాపోలు రామ్మూర్తి, కారంపూడి వెంకట నరసయ్య కందుకూరి మల్లేష్,పసుల సామేలు గుండెలేవి బుర్ర ఎల్లయ్య,కొల్లూరు సామేలు రాపోలు బిక్షపతి తదితరులు పాల్గొనడం జరిగినది...

# శ్రీవిద్య టెక్నో హైస్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు





**పినపాక,/తరంగాలు** భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా పిల్లలతో నెహ్రూ కు ఉన్న బాంధవ్యాన్ని తెలుపుతూ ప్రతియేటా నవంబర్ 14 న జరుపుకునే బాలల దినోత్సవం కార్యక్రమాన్ని గురువారం నాడు మండలంలోని శ్రీవిద్య టెక్నో హై స్కూల్ నందు ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా స్వయం పరిపాలన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించారు.విద్యార్థినీ, విద్యార్థులకు నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేసారు. విద్యార్థులు ఈ నృత్యప్రదర్షణలో ఉల్లాసంగా పాల్గొని తమ ప్రతిభా పాటవాలు చూపించారు. చిన్నారులు జాతీయ నాయకులు, సైనికుల వేషధారణలతో అలరించారు. తదనంతరం కరస్పాండెంట్ పివి .రమణారెడ్డి ఉపాధ్యాయులు , విద్యార్థులతో సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో కరెస్పాండెంట్ రమణారెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థినీ, విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని తెలియజేసారు. బాలల దినోత్సవం సమాజభవిష్యత్తును రూపొందించడంలో పిల్లల ప్రాముఖ్యతను గుర్తుచేస్తుందన్నారు. విద్యార్థులు చదువుపట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు. ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరుచుకొని దానిని సాధించి సమాజంలో ఉన్నత స్థానాలను అధిరోహించి కన్న తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడమే శ్రీ విద్యా స్కూల్ లక్ష్యం అన్నారు. తదనంతరం బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడాపాటిల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు కూనారపు శ్రీనివాసరావుని కరెస్పాండెంట్ రమణారెడ్డి సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పివి రమణారెడ్డి, డైరెక్టర్ వెంకట్రామిరెడ్డి ,ప్రిన్సిపల్ రాధ, పాఠశాల ఇంచార్జ్ శ్రీనివాసరావు ,ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఆలేరు సీసీఐ కేంద్రాన్ని సందర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్

## ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి



**తరంగాలు ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులోని శ్రీ మల్లికార్జున కాటన్ జీన్నింగ్ మిల్లులో ప్రత్తి కొనుగోలు (సీసీఐ ) కేంద్రన్ని సందర్శించిన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి. సీసీఐ కేంద్రంలో ప్రత్తి విక్రాయించడానికి వచ్చిన రైతులను కలిసి అక్కడ నిర్వాహకులతో మాట్లాడి కొనుగోలుకి సంబంధించిన పరిస్థితిలను పరిశీలించటం జరిగింది. కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు రాకుండా చూడాలని అక్కడి నిర్వాహకులకు తెలియచేయటం జరిగింది. రైతులు నాణ్యమైన పత్తిని విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యమైన ధరను పొందాలని రైతులకు తెలియచేయటం జరిగింది. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి సమస్యలు వచ్చిన మా దృష్టికి తీసుకురావాలని వెంటనే పైధికారులతో మాట్లాడి మీ సమస్యలను పరిష్కరిస్తామని రైతులకు ధైర్యం చెప్పటం

# మృతురాలి కుటుంబానికి పరామర్శ,ఆర్థిక సహాయం

## -బాధిత కుటుంబానికి రూ.6వేలు అందజేసిన బీఆర్ఎస్ నాయకులు



**నల్లబెల్లి,నవంబర్ 14 (తరంగాలు):** నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామానికి చెందిన పాలడుగుల సదయ్య భార్య పాలడుగుల కొమరమ్మ ఇటీవల మృతి చెందింది.విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోత్ సారంగపాణి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ముఖ్య నాయకులతో కలిసి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు రూ. 6వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తిప్పారపు రాంబాబు,ప్రధాన కార్యదర్శి పంట శివ,ఓదెల విజయలక్ష్మి రవి,రామారావు, పైడి,శ్రీను,అశోక్ చంద్రశేఖర్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయూత



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామం మధిర రేగులకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మధుగాని నరసమ్మ మృతిచెందినారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియజేస్తూ పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మాజీ ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం గౌడ్ సహకారంతో 5000 రూపాయలు మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేసినకాంగ్రెసు పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెసు పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మామిడి నర్సిరెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కట్టెకోల హనుమంతు గౌడ్, కందటి దశరథ రెడ్డి, కందటి అనంతరెడ్డి, చిరబోయిన స్వామి, చామకూర నారాయణ, శ్రీరాముల బుషి, జోగు దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఫోరం జిల్లా కమిటీ సమావేశం



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** తెలంగాణఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సమావేశం గంధమల్ల బాలయ్య అధ్యక్షతనజరిగింది.హాజరైన రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు చింతల లక్ష్మీనారాయణ జిల్లా కమిటీ సమావేశం ఉద్దేశించి మాట్లాడుతూ తొలి దశ మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అమరులైన అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది త్యాగం చేసినందువల్లనే రాష్ట్రం సిద్ధించిందని,నీళ్లు,నిధులు నియామకాల కోసం ప్రజలు,పోరాడినారని,అమరులు జిట్ట బాలకృష్ణారెడ్డి లాంటివాళ్ళు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ఉధృతంగా సాగడానికి ప్రేరణగా నిలిచినారని, అయినా నేటికీ తెలంగాణ ప్రజల సమస్యలు, తీరకపోవడం విచారకరమని, అందుకే తెలంగాణ ఉద్యమకారుల ఫోరంఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమం అనే నినాదంతో ముందుకు సాగుతున్నదని అన్నారు.ఈ సమాజంలో ఉద్యమకారుల ఫోరం గౌరవ సలహాదారు బట్టు రామచంద్రయ్య పాల్గొని ఉద్యమకారులంతా సంఘటితంగా ప్రభుత్వముతో చర్చించి సమస్యలను సానుకూలంగా పరిష్కరించుకోవడానికి ఉద్యమానికి తాను కూడా సహకరిస్తానని ఉద్యమకారుల హక్కులు సాధించే వరకు గొంతులు వినిపించాలన్నారు.తమ్మడి పద్మారావు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి,జోగు అంజన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా అధికార ప్రతినిధి సోమవారం శంకర్, ఎస్.కె చాంద్ మైనార్టీ విభాగం రాష్ట్ర కన్వీనర్ లు తమ సందేశాలు ఇచ్చిన తర్వాత జిల్లా సమావేశం కొన్ని తీర్మానాలను ఆమోదించింది. ఉద్యమకారుల గుర్తింపు తక్షణమే ప్రారంభించి,"ర్తింపు కార్డులు ఇవ్వాలని, 250 గజాల స్థలం,25 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లలో 10%ఉద్యమకారులకు కేటాయించాలని, ఉద్యమ కళాకారులకు 1000 ఉద్యోగాలు ఇవ్వాలని, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఉద్యమ కళాకారులకు కార్పొరేషన్ ఏర్పాటు,ఉద్యమ వృద్ధ కళాకారులకు పెన్షన్ సౌకర్యం,ఆరోగ్య కార్డులు ఉచిత బస్సు,రైలు ప్రయాణ సౌకర్యాలు కల్పించాలని ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. అనంతరం ఈనెల 27 28 న కరీంనగర్ నుండి వేములవాడ వరకు జరిగే ఉద్యమకారుల మహాపాదయాత్రను జయప్రదం చేయాలని జిల్లా ఉద్యమకారులంతా ఈ మహా పాదయాత్రలో పాల్గొనాలని,డిసెంబర్ 15 న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే ఉద్యమ కళాకారుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయడానికి యాదాద్రి భువనగిరి జిల్లా కళాకారులంతా కదలి రావాలని పిలుపునిచ్చింది.ఈ సమావేశంలో శీలం స్వామి,యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవాధ్యక్షులు కళ్లెం లక్ష్మారెడ్డి,మల్లం వెంకటేశం, సురుపంగా గణేష్, గంధమల్ల మల్లమ్మ, మారగోని శ్రీనివాస్ గౌడ్,కొమ్ము భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం..





## -ఉన్నత ఆశయ సాధన కోసం విద్యార్థి దశలు ఉండే కష్టపడాలి: డిఎస్పి రాజశేఖర్ రాజు

**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 14(తరంగాలు )** ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్యాలగూడ నందు ఘనంగా సుపరిపాలన దినోత్సవం మరియు బాలల దినోత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి ధర్మానాయక అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, 17వ వార్డు కౌన్సిలర్ రవి నాయక్, పాఠశాల ఏఏపీసీ చైర్మన్ భవాని, మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, జిటిఏ రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్ గరాలు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అనే నానుడికి ధీటుగా గురువారం పాఠశాలలో విద్యార్థులు మంత్రిగా యం.జస్వంత్, ఎమ్మెల్యే గా యం. జగన్,జిల్లా కలెక్టర్ గా యం. చరణ్, సబ్ కలెక్టర్ గా యం. శ్రీవాస్, వార్డ్ కౌన్సిలర్ యం. చరణ్, జిల్లా విద్యాశాఖ అధికారి గా కె. గణేష్, మండల విద్యాధికారి ఎన్ ఎన్ హేమంత్, ప్రదానోపాధ్యాయులు సిహెచ్ మనోజ్,అధికారులుగా ప్రజాప్రతినిధులుగా ఉపాధ్యాయులుగా రాణించినారు వారిని ప్రతిభ నుంచి అభినందించినారు భవిష్యత్తులో తమ ఆశయ సాధన కోసమో నేటి నుంచి పునాదులు వేసుకోవాలని సూచించారు లక్ష్యసాధనలో ఎన్నో వడిదొడ్డుకులను ఎదుర్కొని విజయాన్ని సాధించాలని అన్నారు తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేయాలని అన్నారుఉపేందర్, ముంతాజ్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కృష్ణ కాంత్, తావుర్యా, సంతోష్, అనిత జ్యోతి ,ధనలక్ష్మి, అశ్విని, స్పందన,బెబిరాణి,వెంకటరమణ రెడ్డి, వినోద, కాంతయ్య, పద్మావతి, కరుణాకర్, జానయ్య,లక్ష్మయ్య,స్వామి,జంగయ్య,మీనా,భవాని, సీమా, నస్రీన్,దనమ్మ, రేణుక,పేరయ్య తదితరులు పాల్గొన్నారు

# గాంధీభవన్‌లో బుధవారం-మంత్రితో ముఖాముఖి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** మంత్రుతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ,హౌసింగ్,సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి భారీగా ప్రజలు తరలివచ్చి తమ అర్జీలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి పాత్రికేయులతో మాట్లాడారు.లగచర్ల సంఘటనలో అసలు దోషులను త్వరలో మీడియా ముందుకు తీసుకువస్తామని ప్రకటించారు.పింక్ కలర్ ముసుగు అడ్డంపెట్టుకొని విధ్వంసం సృష్టిస్తున్నదెవరో ప్రజలకు తెలుసునన్నారు. ప్రజాసేవ చేసే అధికారులపై దాడులను సహించబోమని మంత్రి స్పష్టం చేశారు.ప్రతి బుధవారం ప్రజలను కలిసేందుకు గాంధీభవన్‌లో మంత్రితో ముఖాముఖి కార్యక్రమం నేను 9వ మంత్రిని, 2 నెలలుగా మంత్రితో ముఖాముఖి ఈ కార్యక్రమం జరుగుతోంది.ప్రజలు వచ్చి తమ సమస్యలు చెప్పుకున్నారు.ఇందిరమ్మ ఇల్లు,ధరణి సమస్యలు ఎక్కువగా నా దృష్టికి వచ్చాయి.ఎక్కువ దరఖాస్తులు ఇందిరమ్మ ఇళ్ల గురించే వచ్చాయి.భూముల ఉన్న వారిని కూడా గత ప్రభుత్వం ఎంతో ఇబ్బంది పెట్టింది.ఎన్నికల టైంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల ఆశలు చూపించారు.మొదటి విడతగా 4 నుంచి 5 లక్షలు ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పాము.ప్రతి ఏటా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు జరుగుతుంది.ఇది నిరంతర ప్రక్రియ,400 చదరపు అడుగులో ఇల్లు కట్టుకోవాలి. డిజైన్ల షరతులు లేవు.గ్రామ సభలలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందిలబ్దిదారుల ఎంపికకు పైరవీలు అవసరం లేదు,కొత్త ఆర్. ఓ .ఆర్ .చట్టం తో భూ సమస్యలు పరిష్కరించాలని నిర్ణయం తీసుకున్నాము.అసెంబ్లీ లో కొత్త చట్టం వివరాలు వెల్లడిస్తాం.ప్రతిపక్ష నేతలు సలహాలు కూడా కొత్త చట్టం లో తీసుకుంటాం.ధరణిని తీసి బంగాళాఖాతంలో వేస్తామని చెప్పాము.ఇటీవల ధరణి బాధ్యతలు ఎన్ .ఐ .సి .కి ఇచ్చాము.నిరుద్యోగులు కూడా వచ్చి ఉద్యోగాలు అడిగారు.2 లక్షల రుణమాఫీ చేయాల్సి ఉంది, 27 రోజుల్లో 18 వేల కోట్లు చేసాము ఇంకా 13 వేల కోట్లుచేయాలి.2 లక్షల వరకు మాఫీ చేస్తాం.ౖతు భరోసా కూడా ఇస్తాం.అప్పులు చేస్తూ ధనిక రాష్ట్రం అని చెప్పం.రైతుల నుంచి చివరి గింజ వరకు కొంటాం.రైతుల సమస్యలపై ధర్నాలు పాదయాత్రలు అవసరం లేదు,ఉదయం సీఎం మంత్రులతో మాట్లాడారు.సన్న ధాన్యంకు రూ.500 బోనస్ ఇస్తాం.వారు అధికారంలో ఉన్నపుడు రైతుల ను జైళ్లలో పెట్టారు.ఇపుడు పచ్చ కండువా లతో రైతుల దగ్గరకు వస్తున్నారు.రాష్ట్రంలో రైతులు పండించిన చివరి గింజవరకు కొనుగోలుచేస్తాం.రైతాంగం ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు,ప్రతిపక్ష పార్టీలు, రైతుబాట, పొలంబాట వంటి యాత్రలు చేయాల్సిన అవసరం లేదు,గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్రంలో భూ సమస్యలు ఏర్పడ్డాయి. ఇండ్ల సమస్య ఎదురైంది.ఈ రోజుకూడా ప్రజలతో ముఖాముఖిలో ఇందిరమ్మ ఇండ్లు, భూసమస్యలపై దరఖాస్తులు వచ్చాయి.త్వరలో ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ప్రారంభిస్తాము.దేశానికి ఆదర్శంగా ఉండేలా కొత్త ఆర్వోఆర్ చట్టం 2024న తీసుకురాబోతున్నాం.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# నేటి బాలలే రేపటి పౌరులు

**-ఘనంగా జాతీయ బాలల దినోత్సవ వేడుకలు**
**-జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన**
**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**



**జనగామ బ్యూరో, నవంబర్ 14(తరంగాలు):** నేటి బాలలే రేపటి పౌరులని, వారి అభ్యున్నతికి పాటుపడడంతోపాటు బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే కాదు మనందరి పై ఉందని,బాలల హక్కులను సామాజిక బాధ్యతగా తీసుకోవాలని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు.జిల్లా కేంద్రంలోని కోర్టు వద్ద గల బాల సదనంలో మహిళా, పిల్లలు దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ,బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారిణి డి.ఫ్లోరెన్స్ అధ్యక్షతన జాతీయ బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. చాచా నెహ్రూకు పిల్లలంటే ఎంతో ఇష్టంఅని అందుచేత ఆయన పుట్టినరోజును జాతీయ బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నాం అని తెలిపారు.పిల్లలందరూ చదువుకుంటేనే ఇంట్లో, సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. అందులోనూ ఆడపిల్లలు ఖచ్చితంగా చదువుకోవాలన్నారు. అనంతరం సదనం బాలికలతో కలిసి కేక్ కట్ చేశారు. అలాగే గేమ్స్, ఎస్సే రైటింగ్, డ్రాయింగ్, సింగింగ్ కాంపిటీషన్స్ లో గెలుపొందిన పిల్లలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డి.ఫ్లోరెన్స్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి ఎల్.రవికాంత్, సిడబ్ల్యుసి చైర్పర్సన్ ఉప్పలయ్య, మెంబర్ శ్రీలత, కవిత, బాలసదనం సూపర్డెంట్ వేరోనికా, ఐసీపీఎస్ సిబ్బంది, పి ఒ ఐ సి స్వప్న రాణి, చిల్డ్రన్ హోమ్ బాలసదనం సిబ్బంది స్రవంతి, కృష్ణవేణి, బాలసదనం పిల్లలు పాల్గొన్నారు



# మధ్యాహ్న భోజన పథక నిధులను పెంచాలి

**-ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్**




**తరంగాలు/పర్వతగిరి:** గురువారం రోజు పర్వతగిరి మండలంలోని ఎంఈఓ ఆఫీస్ ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదివేటటువంటి విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకం నిధులను పెంచాలని వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం కావస్తున్నాం ఇంతవరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం జిల్లా మండల స్థాయిలో విద్యాశాఖ అధికారుల పనితీరు మందగించి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముగాస్తు ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలను పట్టించుకోకుండా గాలికి వదిలేసారని విమర్శించారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రి నియమించాలని అలాగే తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు మధ్యాహ్నం భోజనం పాఠశాలలోనే చేస్తున్నారు. వారికి మాత్రం మధ్యాహ్నం భోజనం నిధులను పెంచలేదు వారికి 9.95/- రూపాయలు మాత్రమే ఇస్తున్నారు కావున ఇవి వారికి సరిపోవు తక్షణమే నిధులను పెంచి ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాం వసతి గృహాలకు మెస్ ఛార్జీలు పెంచిన విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునేటువంటి విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకానికి కూడా పెరిగిన ధరలకు అనుగుణంగా నిధులను పెంచి నాణ్యమైన భోజనాన్ని అలాగే వసతులను కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో అశోక్,సురేష్, రత్నాకర్,దివాకర్,సాయి, మధు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## లగచర్ల ఫార్మా పై రాజకీయం తగదు

**-ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ భాణోత్ బద్రు నాయక్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఇటీవల లగచర్లలో ఫార్మా పరిశ్రమ కు సంబంధించి,రాజకీయాలు తగదని అధికార పార్టీ ప్రధాన ప్రతిపక్ష పార్టీ రైతులను పావులుగా చేసుకొని సమస్యను జఠినం చేయడం మంచిది కాదని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బానోతు బద్రు నాయక్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికార ప్రతిపక్ష పార్టీలు ఫార్మా అంశం ను ఘర్షణాత్మక రూపంలో తీసుకొని పోవడం ఎవరికి మంచిది కాదని,ఈ విషయంలో రైతులు బలి పశువులుగా మారే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు.అధికారులపై దాడి పాల్పడటం ఏ మాత్రం సమంజసం కాదని,పార్టీలు కూడా ఈ విషయాన్ని మరింత విషమ సమస్యగా మారే వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపిస్తుందని ఆరోపించారు.అఖిలపక్ష పార్టీలు,రైతులు,ప్రజాసంఘాల బాధ్యులు,స్థానిక ప్రజా ప్రతినిధులు ఇలా అందరి ఏకాభిప్రాయం తో ఫార్మా పై ఒక నిర్ణయం తీసుకోవాలని హితవు పలికారు.ఇటీవల కాలంలో ప్రతి చిన్న అంశంలో రాజకీయాలు చేయడం సాధారణంగా మారిందని ఇలాంటి వైఖరి విడనాడాలని సూచించారు. ఇప్పటికైనా సమస్యను రాజకీయం చేయడం గాని,మరిన్ని దాడులకు అవకాశం కల్పించడం సరి కాదన్నారు. ప్రజాస్వామ్య , ప్రజా ప్రభుత్వం తమదని కాంగ్రెస్ నాయకులు మంత్రులు మాటలు చెప్పకుండా చేతల్లో చూపిస్తే మంచిదని అన్నారు.అదేవిధంగా గ్రామంలో పౌర సేవలకు అంతరాయం కలిగించడం భయాందోళన కలిగించడం క్షమించరాని విషయం అన్నారు.సమస్యను త్వరగా పరిష్కరించాలని చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం సానుకూల వైఖరితో చర్చలు చేయాలని కోరారు.

## చిన్నారుల కల్మషంలేని ప్రేమ పొందిన చాచ నెహ్రూ

**-జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. మునిర్ అహ్మద్ షరిఫ్.**




**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 14(తరంగాలు)** జాతీయవాది,గొప్పరాజనీతిజ్ఞులు, దాదాపు 17 సంవత్సరాలపాటు సుదీర్ఘమైన భారతదేశప్రధానిగా పనిచేసి చరిత్రకెక్కి , "ఆధునికభారతదేశరూపశిల్పి"గా కీర్తించబడి, బాలలందరిచేత పూజ్యచాచాజీ (చాచానెహ్రూ) గా కొనియాడబడిన భారతరత్న మాన్యశ్రీ డా.పండిట్ జవహర్ లాల్ నెహ్రూజీ 135 వ, జయంతి పురస్కరించుకొని మిర్యాలగూడ పట్టణంలో రౌండ్ దగ్గర ఉన్న జనయేత్రీ ఫౌండేషన్ కార్యాలయం లోవారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు పేషెంట్స్ కి పండ్లపంపిణి చేశారు. ఈ సందర్భంగా జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. మునిర్ అహ్మద్ షరిఫ్ మాట్లాడుతూ గురువారం జాతీయ బాలల దినోత్సవం ఆ మహనీయుని పుట్టినరోజు నాడు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తూందిపిల్లలంటే చాచ నెహ్రూ కి ఎంతో ఇష్టం పసి పిల్లలు దైవం తో సమానం ఏ కల్మషం లేని పిల్లల చిరునవ్వు కంటే విలువైనది ఏది లేదు అని అన్నారు. ఈ కార్యక్రమం లో జనయత్రి ఫౌండేషన్ సభ్యులు యాదగిరి,షాహిర్,సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, నాగరాజుచైతన్య, అఖిల,సన, మేఘన,జరినా, ఫెరోజా,సునీత,శైలజ చరణ్, రఫీ, సీతారాం నాయక్సొహెయిల్, పాపయ్య అమీర్అలి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందచేత

**-దాతృత్వం చాటుకున్న కేహేచ్ఛఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హారిధీప్ రెడ్డి**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఇటీవల నిరుపేద కుటుంబానికి చెందిన గంగారపు మారెమ్మ మరియు రాళ్ళబండి అండమ్మలు మృతి చెందగా స్థానిక తాజా మాజీ ఎంపీటీసీ యాస కవితా ఇంద్రా రెడ్డి, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు కోరే వెంకన్నలు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి కేహేచ్ఛఆర్ ఫౌండేషన్ అధినేత రాష్ట్ర బి ఆర్ ఎస్ నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో బాధిత కుటుంబ సభ్యులకు 5000, 5000 రూపాయల నగదును అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, నాతి రాజు, నాతి స్వామి, బోడిగే వెంకన్న, బూడిది స్వామి, గట్టు అశోక్, కొండపల్లి అబ్బసాయిలు, కందడి శ్రీనివాస్ రెడ్డి, కొమ్మరాజుల నాగరాజు, లోడి ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ

**-పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మరియు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొదటి విడతగా ఉదయం బొమ్మలరామారం, తుర్కపల్లి,రాజపేట, యాదగిరిగుట్ట, పట్టణం,చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ మరియు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. రెండవ విడత మధ్యాహ్నం ఆలేరు మండలం, మోటకొండూర్, ఆత్మకూరు(ఎం),గుండాల మండలాల లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. తుర్కపల్లి.-39బీ బొమ్మలరామారం.-52బీరాజపేట.-28బీయాదగిరిగుట్ట. పట్టణం.-52బీ ఆలేరు.-24 బీమోటకొండూరు.-20బీ గుండాల.-39బీఆత్మకూరు(ఎం).-34బీమొత్తం: 288 చెక్కులను పంపిణీ చేశారు.

## కేహేచ్ఛఆర్ ఫౌండేషన్ నుంచి ఆర్థిక సహాయం అందజేత



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం కోరటికల్ గ్రామంలో బీఆరెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్గని శ్రీశైలం తల్లి మద్గని నర్సమ్మ స్వర్గస్తులైనారు. వారి కుటుంబాన్ని కోరటికల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ పరామర్శించి బీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహేచ్ఛఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు పెండెం పురుషోత్తం,కొడిమాల యాదగిరి గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు నరుకుడుబిందెల సైదులు,మండల కార్యదర్శి సోలిపురం రాంరెడ్డి,కోరటికల్ పాల ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షులు చుంచు మల్లయ్య, బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు,తాజా మాజీ వార్డు సభ్యులు శివరాత్రి అశోక్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు చిన్నం ఇస్తారి,ఎలిమినేటి మహేష్, మెరుగు జాని,గౌడ సంఘం మాజీ అధ్యక్షులు బస్వ వీరస్వామి, మద్గని యాదగిరి,నరుకుడు బిందెల అంజయ్య,చుంచు అంజయ్య,మద్గని శ్రీను,మద్గని మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై దాడి హేయమైన చర్య

**-ఖమ్మం జిల్లా ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,రెవెన్యూ అధికారులు,ఫోర్త్ క్లాస్,ఎన్జీఓ అధికారులపై దాడిచేయడం హేయమైన చర్యని టి జి ఓస్ జిల్లా అధ్యక్షులు కాస్తాల సత్యనారాయణ పేర్కొన్నారు. రాష్ట్ర టిజీఇ జేఏసీ పిలుపుమేరకు గురువారం ఖమ్మం ఐడీఓసి కార్యాలయం, జిల్లా కలెక్టరేట్ ఎదుట లంచ్ అవర్ లో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీ ధరించుకొని ధర్నా నిర్వహించారు. కాస్తాలతో పాటు కళావతి బాయ్,మోదుడు వేలాద్రి, గుంటుపల్లి శ్రీనివాస్, జస్. ఎస్.జయపాల్, కొణిదెన శ్రీనివాస్,రాజశేఖర్ గౌడ్,డిఆర్డీఓ సన్యాసయ్య,జె ఏ సి నాయకులు యలమద్ది వెంకటేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరావు, పి.సునీల్ రెడ్డి,మాట్లాడుతూ సమస్యను సామరస్యంగా మాట్లాడి పరిష్కారించుకోవాల్సింది పోయి, వికారాబాద్ జిల్లా లోఫార్మ కంపెనీ కింద భూములు కోల్పోతున్న నిర్వాసితులు కలెక్టర్ ను సమస్యల పరిష్కారం కోసం మాట్లాడేందుకు పిలిచి, దాడి చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. ఈదాడి వెనుక కుట్ర దాగి ఉందనే అనుమానం వ్యకం చేసారు. దానివేనుక ఎంతటి వారున్న క్షమించకుండా చట్ట బద్ధమైన చర్యలు తీసుకుని దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఐ డి ఓ సి లో పనిచేస్తున్న అన్ని శాఖల ఉద్యోగులు, సంఘాల నాయకులు ఉద్యోగులు కలిసి అనంతరం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమం లో డాక్టర్ సైదులు, వి.వెంకన్న, ఎస్.ప్రకాష్, టి.శ్రీకాంత్, రుక్మారావు,ఎం. వీరన్న,పి.రాధాకృష్ణ, అస్లాం,శంకర్,అంజమ్మ, వివిధ ప్రభుత్వ,రిటైర్డ్, ఔట్ సోర్సింగ్,కాంట్రాక్టు, శాఖలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాల కరెస్పాండెంట్ అఖిల**




**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో భారత దేశ తొలి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణం లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో గురువారం రోజున బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల ప్రిన్సిపాల్ రఘు అఖిల నెహ్రూ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు వారి యొక్క జీవిత చరిత్రను వివరించి, వారిని స్పూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు.పాఠశాలలో విద్యార్థుల ఆటపాటలు మరియు నృత్యాలు ఆకట్టుకున్నాయి. వారితోపాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


## మత్స్యాద్రిలో స్వామి వారికి శ్రీ సుదర్శన నరసింహ ఇష్టి కార్యక్రమం నిర్వహణ



**తరంగాలు ప్రతినిధి/భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో గురువారం ఉదయం 8: 00 గంటలకు ద్వారతోరణ ధ్వజకుంభ ఆరాధన, మూర్తి కుంబారాధన, చతుస్థానార్చన, నిత్యాహొమాలు, ఉదయం11:00 గంటలకు,శ్రీ సుదర్శన నారసింహ ఇష్టి,పూర్ణాహతి, బలిహరణం, నివేదన,తీర్థప్రసాద గోష్ఠి,కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయకార్య నిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు,ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, ధర్మకర్తలు,అర్చక స్వాములు,ఆలయ సిబ్బంది,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## ధాతర్ పల్లి చేరువు వద్ద గంగమ్మ కు ప్రత్యేక పూజాలు

**-నిర్వహించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.**




**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం ధాతర్ పల్లి చెరువు నిండి అలుగుపారడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గ్రామస్తులు, రైతులతో కలిసి గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా యాదగిగుట్ట మండలం గొల్లగుడిసెల వద్ద గొలుసుకట్టు కాల్వల మరమ్మతుల కోసం కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం ఓటిలను సందర్శించారు. తుర్కపల్లి మండలం వెంకటపూర్, మల్లాపూర్, సైదాపూర్ దిగువ ప్రాంతలకు వెళ్లే కాల్వను సందర్శించారు.

## షిర్డీసాయిని దర్శించుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ కుటుంబ సమేతంగా షిర్డీసాయి బాబాను దర్శించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలకు అందించేలా చేయాలని అన్నారు.

## ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన క్యూ లైన్ లో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం ఇల్లందు :**
ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆసుపత్రిలో క్యూ లైన్ లో నిలబడ్డారు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య. ఒక సామాన్య వ్యక్తిగా ప్రజలతో పాటు కంటి వైద్య చికిత్స చేయించుకోవడం కోసం పాల్వంచ నవభారత్ ఎల్వీ ప్రసాద్ వైద్యశాలకు వచ్చిన ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ఇప్పటివరకు కూడా సాదాసీదా జీవితం గడుపుతు,సైకిల్ తొక్కుతూ,బస్సులో ప్రయాణం చేస్తూ కనిపిస్తుంటాడు. ఈరోజుల్లో గల్లీ లీడర్లుకూడా ఏసి బిల్డింగులు ఇన్నోవా కార్లు, వార్డు మెంబర్లు కూడా ఏసీ బిల్డింగులు ఇన్నోవా కార్లు అఫీషియల్ జీవితం, లీడర్లు మని చెప్పుకునేవారు అంగు ఆర్భాటం ప్రదర్శిస్తారు. కానీ ఈయన మాత్రం ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు కూడా సైకిల్ మీదనే ప్రయాణం చేసి ప్రజల యోగక్షేమాలు తెలుసుకునేవారు. దూర ప్రాంతాలకు వెళ్లాలంటే బస్సు మీదనే ప్రయాణం చేసేవారు తనకంటూ ఒక కారు లేదు తనకంటూ ఒక సరియైన ఇల్లు కూడా లేదు. ఇలాంటి ఎమ్మెల్యేలు మనకి బహుశా దొరకకపోవచ్చు.

## అభ్యాస్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం...

**-కరస్పాండెంట్ డైరెక్టర్ పుష్పలత నిరంజన్ రెడ్డి**

**పండిట్ నెహ్రూకు నివాళి**



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 14(తరంగాలు)**
మిర్యాలగూడ శివారులోని అభ్యాస్ ప్రైమరీ స్కూల్లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో స్కూల్ కరస్పాండెంట్ డైరెక్టర్ వంగాల పుష్పలత నిరంజన్ రెడ్డి విద్యార్థులతో కలిసి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.వారు మాట్లాడుతూ, భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పిల్లలతో చాలా దగ్గరగా ఉన్నారు. ఆయన యొక్క దృష్టి ప్రకారం, పిల్లలే దేశ భవిష్యత్తు. స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పాత్ర ఎంతో ముఖ్యమైనది, అన్నారు.అనంతరం విద్యార్థులు నృత్య ప్రదర్శన చేసి, చక్కటి నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ ప్రతిభ కనబరిచిన చిన్నారులను స్కూల్ యాజమాన్యం బహుమతులతో సన్మానించింది.ఈ కార్యక్రమంలో స్కూల్ ఇంచార్జ్ అనిత, ప్రిన్సిపాల్ శ్వేత మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట ఆర్సీ, నవంబర్ 14(తరంగాలు):**
నెక్కొండ మండలం ముదిగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు దూదిపాల రామచందర్ కుమార్తె శిరీష-తిరుపతేష్ వివాహ మహోత్సవానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయి కృష్ణ, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, ముదిగొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనుముల శ్రీధర్ రెడ్డి, నాయకులు మట్టా బిక్షపతి, భూమాని మధు, నరసయ్య, కోటి,కిట్టు,తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 17న స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ దామాషా బహిరంగ విచారణ

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
నవంబర్ 17న స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ దామాషాపై బహిరంగ విచారణ చేస్తున్నామని,దీనిలో ఆసక్తి కలిగిన బీసీ కుల సంఘాలు,ప్రజాప్రతినిధులు,ఇతర కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు,ప్రజలు హాజరై వారి అభిప్రాయాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం స్థానిక సంస్థలలో రిజర్వేషన్ దామాషా ఖరారు చేసేందుకు బీసీ కమిషన్ డెడికేషన్ చైర్మన్ భూసాని వెంకటేశ్వరరావు,సెక్రటరీ బి.సైదులు ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ జరుపనున్నారని, నవంబర్ 17 న ఉదయం 11-30 గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు బహిరంగ విచారణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా కులాల స్థితిగతులపై డెడికేటెడ్ కమిషన్ కు వ్యక్తులు,నమోదిత,నమోదు కాని అసోసియేషన్లు వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం మెటీరియల్ సాక్ష్యాలను సంబంధిత విషయాలను పేర్కొంటూ స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన,అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో సమర్పణలు,అభ్యర్థనలు,సలహాలు కమీషన్ ముందు హాజరై తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నల్గొండలో మాల మాల ఆత్మీయ సమ్మేళన పోస్టర్ ఆవిష్కరణ

**-23న భారీ సభకు ఏర్పాట్లు**



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 14 (తరంగాలు)**
నల్గొండ జిల్లాలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో మాల మాల ఉద్యోగస్తుల ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 23న నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో గురువారం సభకు సంబంధించిన పాంప్లెట్ మరియు వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మరియు జిల్లా స్థాయి నాయకులు పాల్గొని, నల్గొండ జిల్లాలోని మాలలు భారీ ఎత్తున తరలిరావాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు పోస్టర్

**ఆవిష్కరణలో పాల్గొన్న ముఖ్య వ్యక్తులు:**
తాళ్లపల్లి రవి, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర వైస్ చైర్మన్ ముల్లగిరి కాంతాయ, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట వైస్ చైర్మన్మాడుగుల శ్రీనివాస్, మాల ఉద్యోగస్తుల జిల్లా చైర్మన్ గాజుల పున్నమ్మ, రాష్ట్ర వైస్ చైర్మన్ కోడి రెక్క శౌరి, మాలమానాడు సీనియర్ నాయకులు బొప్పని నగేష్, రాష్ట్ర కమిటీ మెంబంనాగటి జోసెఫ్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ ఎర్రమల దినేష్, మాలమానాడు జిల్లా యూత్ అధ్యక్షులు పెరమళ్ళ ధనమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఏలిజాల ఏడుకొండలు, నియోజకవర్గ కో కన్వీనర్ నాగటి గిరి, పగిడిపల్లి మట్టయ్య, శివనేని మట్టయ్య, అవుట శ్రీను, జయరాజు తదితరులు. వారి ప్రసంగంలో, నవంబర్ 23న నల్గొండలో జరిగే ఈ సమ్మేళనం మాల సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుందని, సమాజ చైతన్యాన్ని మరింత పెంచుతుందని పేర్కొన్నారు. సభ విజయవంతానికి ప్రతి ఒక్కరు తరలిరావాలని నాయకులు పిలుపునిచ్చారు.

# మాకు న్యాయం జరగాలి


**-30వ డివిజన్ పంపింగ్వేల్ రోడ్డు సుందరయ్య నగర్ వాసులు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
30వ డివిజన్ పంపింగ్ వెల్ రోడ్ సుందరయ్య నగర వాసులు మాకు న్యాయం జరగాలని మీడియాను ఆశ్రయించారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 30వ డివిజన్ పంపింగ్ వెల్ రోడ్డు సుందరయ్య నగర్ నివాసులు చట్టు మంగ,వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... 30వ డివిజన్ లో. భూగర్భ పైపు లైన్ పనుల నిమిత్తం సర్వే చేసిన గొల్లపాడు కాలువ భూమి నుండి కాకుండా తమ ఇంటి ముందు ఉన్న రోడ్డును అధికారుల అండతో పగలగొట్టించి పైప్లైన్ ను వేయించినాడని బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ ముక్కాల కమలమ్మ కుమారుడు ముక్కాల రాజేష్ పై ఆరోపణలు చేశారు. ఈ భూగర్భ పైప్లైన్ పనులను ఆపవలసిందిగా తాము హైకోర్టు నుంచి స్టే తెచ్చుకున్న తర్వాత వాళ్లు పనులను ఆపి మరల 10 నెలల తర్వాత పనులు ప్రారంభించారు. మరలా వీళ్ళు ఎందుకు పనులు చేస్తున్నారని విచారణ చేయగా డివిజన్లో ఇవ్వాల్సిన ప్లాట్ల విషయంలో అవినీతి జరిగిందని తమకు తెలిసిందని తెలిపారు. రాజేష్ అవినీతి అక్రమాలపై విచారణను జరిపించవలసిందిగా తాము మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి వినతి పత్రం ఇచ్చామని ఈ విషయంలో విచారణ చేయమని ఆనాటి కలెక్టర్ ను ఆదేశించారని అయితే అప్పటి నుంచి ఇప్పటివరకు అధికారులు మారుతున్నప్పటికి ఎటువంటి విచారణ జరగలేదని,వారు ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ విషయంలో అధికారులు విచారణ జరిపించి తమకు న్యాయం చేయాల్సిందిగా వారు గోడు వెళ్ళవొచ్చుకున్నారు. గతంలో రాజేష్ కాలువ ఆక్రమణదారులతో దాడులు చేయించేవాడని, ఎన్నోసార్లు రాజేష్ ద్వారా మేము ఇబ్బందులు ఎదుర్కొన్నామని మేము కంప్లైంట్ చేసిన ఎవరూ పట్టించుకోలేదని మీడియాను ఆశ్రయించామని అన్నారు. క్యాంప్ ఆఫీసులో మరల మంత్రి గారిని కలిసినప్పుడు అట్టి బాధ్యతలు 29వ డివిజన్ కొప్పెర ఉపేందర్ కు బాధ్యతలు అప్పగించినా కానీ ఎటువంటి విచారణ జరగలేదన్నారు. సామాన్య ప్రజలకు ఈ రాష్ట్రంలో న్యాయం జరిగిందా! 31 డివిజన్లో ప్లాట్ల ఆక్రమణదారులకు వచ్చిన ప్లాట్ల వివరాలు మా దగ్గర ఉన్నాయని,పెరుమాళ్ళ సుభాషిని వైఫ్ ఆఫ్ ప్రసాద్ గుమ్మడి వెంకటరమణ వైఫ్ ఆఫ్ ఏసురత్నం కుంచపు రమణ వైఫ్ ఆఫ్ ప్రసాద్ చింతమల్ల మేరీ ఈ ప్లాట్లు 42వ డివిజన్ ఉన్నప్పుడు ఎన్నికల ముందే వచ్చినై అన్నారు. ప్రెస్ క్లబ్లో మాకు న్యాయం జరగాలని వారి యొక్క గోడు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో చిచ్.మంగ 30 డివిజన్ మహిళ అధ్యక్షురాలు,రాజ్యలక్ష్మి, రమేష్,కుసుమకుమారి, మల్లికాంబ, వనపర్తి రాజ్యలక్ష్మి, కోలా రమేష్, యాదలక్ష్మి, తేనేటి కుసుమకుమారి, నల్లబోయిన మల్లికాంబ, కూరపాటి వెంకటేశ్వర్లు, పాక నవీన్,కీత శ్రీను, ఎల్.సైదులు, వేణు, బొల్లం యాకయ్య, వి.శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# ధరలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన మెస్ ఛార్జీలను పెంచాలి

**-పెండింగ్లో ఉన్న బిల్లులు విడుదల చేయాలి**
**-ఎస్ ఎఫ్ ఐ ఆలేరు మండల కార్యదర్శి కాసుల నరేష్**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని మెస్ ఛార్జీలు పెంచాలని ఆలేరు మండల ఎంఈఓ ఏ లక్ష్మికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజనానికి నిధులు పెంచాలని,పెండింగ్లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ పాత పద్ధతిలోనే విద్యార్థులకు మెస్ చార్జులు ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలలో పేద మధ్యతరగతి విద్యార్థులు చదువును అభ్యర్థిస్తున్నారని ఎస్ఎఫ్ఐ రాష్ట్రవ్యాప్తంగా చేసిన కార్యక్రమాలు పోరాటాలతో ప్రభుత్వం దిగివచ్చి ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందని ప్రస్తుతం ఒక్కో విద్యార్థికి 8.5 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని ప్రభుత్వం స్పందించి పెండిగ్లో ఉన్న బిల్లులను విడుదల చేసి ప్రస్తుత ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వడ్ల గణేష్,దొరగల్ల రాజు,ప్రణయ్ మధ్యాహ్న బోజన వర్కర్స్ కాముని లక్ష్మి, పల్లెర్ల పద్మ,గంజి విజయలక్ష్మి,గణపురం మౌనిక,గంజి పరమేష్, పాషికంటి సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**తరంగాలు -నర్సింహులపేట**
మండలంలోని పెద్ద నాగారం హైస్కూల్ లో గురువారం బాలల దినోత్సవం సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతిరోజు స్కూల్ యూనిఫామ్ ధరించి, పుస్తకాలు చేతబట్టి పాఠశాలకు వచ్చే విద్యార్థులు, ఉపాధ్యాయుల వేషాధారణతో పాఠశాలకు వచ్చి విద్యార్థులకు విద్యాబోధన చేయడం ఎంతో ఆకట్టుకుంది. బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జానకి సుమన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నేటి బాలలే రేపటి పౌరులని, చాచా నెహ్రూకు పిల్లలంటే చాలా ఇష్టమని, పిల్లల హక్కుల కోసం ఎంతో కృషి చేశారని, అందుకు ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవం గా జరుపుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సికిందర్, లచ్చు,నగేష్, నరసింహారెడ్డి నామ వెంకటేశ్వర్లు,బాల వేణు రాజు, మహేశ్వరి ,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మగాని ప్రభాకర్ ఎంగేజ్మెంట్ కి హాజరైన యెల్లంలా సంజీవరెడ్డి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మగాని ప్రభాకర్ ఎంగేజ్మెంట్ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఆలేరు నియోజకవర్గ సీనియర్ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొరటికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రోజు స్వతంత్ర భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవమును తల్లిదండ్రులు తమ పిల్లలతో జరుపుకున్నారు ,అమ్మ ఆధర్శ పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి దేశ సంపద అని అన్నారు. నెహ్రూ ఆలోచనలు దూరదృష్టిని మీరు గ్రహించి మీ జీవితంలో ఉన్నతంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి వెంకన్న , ఉపాధ్యాయులు స్వామి , రవి , వరప్రసాద్, శ్రీనివాస చారి , వెంకటేశం ,తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు .

## నూతన అదనపు కలెక్టర్ గా బాధితుల స్వీకరించిన కె. వీర బ్రహ్మాచారి

**-కలెక్టర్ కు పూల మొక్కను అందజేసిన అదనపు కలెక్టర్**



**తరంగాలు / మహబూబాద్**
మహబూబాబాద్ జిల్లా నూతన ఆధనపు కలెక్టర్ ( రెవెన్యూ ) గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. గతంలో అయిన జయశంకర్ భూపాలపల్లి, మెదక్, సూర్యాపేట, రెవిన్యూ డివిజన్ అధికారిగా నల్గొండ జడ్పీ సీఈఓ గా పనిచేశారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# ఎస్వి మోడల్ హైస్కూల్‌లో బాలల దినోత్సవం వేడుకలు



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 14(తరంగాలు )**
మిర్యాలగూడ పట్టణంలోని వాసవి నగర్‌లో గల ఎస్వి మోడల్ హైస్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఓరుగంటి శ్యాంసుందర్ మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉంది అని పేర్కొన్నారు. చాచా నెహ్రూ జన్మదిన వేడుకల సందర్భంగా చిన్నారులు చాచా నెహ్రూ వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వారిని ఆశీర్వదించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చాచా నెహ్రూ జీవితంపై విశేషాలు వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను, ఉపాధ్యాయులను అలరించాయి. కరస్పాండెంట్ శ్యాంసుందర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి చాచా నెహ్రూ నియమాలను అనుసరించాలని కోరారు. ఈ వేడుకలో పాఠశాల డైరెక్టర్ ఓరుగంటి విశాలాక్ష్మి, ఇన్‌చార్జ్ నాగలక్ష్మి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని, చైతన్యాన్ని కలిగించేలా సాగింది.

## ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన క్యూ లైన్ లో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం ఇల్లందు :**
ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆసుపత్రిలో క్యూ లైన్ లో నిలబడ్డారు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య. ఒక సామాన్య వ్యక్తిగా ప్రజలతో పాటు కంటి వైద్య చికిత్స చేయించుకోవడం కోసం పాల్వంచ నవభారత్ ఎల్వీ ప్రసాద్ వైద్యశాలకు వచ్చిన ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ఇప్పటివరకు కూడా సాదాసీదా జీవితం గడుపుతు,సైకిల్ తొక్కుతూ,బస్సులో ప్రయాణం చేస్తూ కనిపిస్తుంటాడు. ఈరోజుల్లో గల్లీ లీడర్లుకూడా ఏసి బిల్డింగులు ఇన్నోవా కార్లు, వార్డు మెంబర్లు కూడా ఏసీ బిల్డింగులు ఇన్నోవా కార్లు అఫీషియల్ జీవితం, లీడర్లు మని చెప్పుకునేవారు అంగు ఆర్భాటం ప్రదర్శిస్తారు. కానీ ఈయన మాత్రం ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు కూడా సైకిల్ మీదనే ప్రయాణం చేసి ప్రజల యోగక్షేమాలు తెలుసుకునేవారు. దూర ప్రాంతాలకు వెళ్లాలంటే బస్సు మీదనే ప్రయాణం చేసేవారు తనకంటూ ఒక కారు లేదు తనకంటూ ఒక సరియైన ఇల్లు కూడా లేదు. ఇలాంటి ఎమ్మెల్యేలు మనకి బహుశా దొరకకపోవచ్చు.

## అనారోగ్యంతో మృతి



**చెన్నూర్, నవంబర్ 14(తరంగాలు):**
చెన్నూర్ మండలం వెంకంపేట గ్రామంలో జాడి సమ్ము కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతిచెందింది. నిరుపేద కుటుంబానికి చెందిన సమ్ము అందరితో ఆప్యాయతగా కలిసిపోయి ఉండే వ్యక్తిత్వం గల మనిషి చనిపోవడంతో కుటుంబసభ్యులు దుఃఖ సంద్రంలో మునిగిపోయారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన

**-జిల్లా అకాడమీ ఆఫీసర్ ఆజాద్ చంద్రశేఖర్**



**తరంగాలు న్యూస్-నర్సింహులపేట**
మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆజాద్ చంద్రశేఖర్ తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతు పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు సరైన రీతిలో చదువుకునేటట్లు ప్రోత్సహించాలని తెలిపారు. డిసెంబర్ లో నిర్వహించనున్న (ఎన్ ఏ ఎస్ ) పరీక్షలలో విద్యార్థులు మెరుగైన ప్రదర్శన చూపేటట్లు ఉపాధ్యాయులు ప్రతిరోజు( ఎన్ఏఎస్) పరీక్షలకు సంబంధించిన పరీక్ష అంశాలను బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రామ్మోహన్ రావు , ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులను కాపాడటం అందరి బాధ్యత





**-ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**
**పిల్లలకు అందమైన బాల్యాన్ని బహుమతిగా ఇవ్వాలి**
**-డాక్టర్ అనితా రెడ్డి**




**వరంగల్,నవంబర్ 14,(తరంగాలు):**
బాలల హక్కులను కాపాడటం మన అందరి బాధ్యత అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఆద్వర్యంలో సొసైటీ చైర్మన్ మరియు కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి అధ్యక్షతన బాలల దినోత్సవం మరియు బాలల హక్కుల వారోత్సవాలను హన్మకొండ సర్క్యూట్ గెస్ట్ హౌస్ దగ్గర లోని స్పందన మానసిక దివ్యాంగుల ఆశ్రమం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఆత్మీయ అతిథి డాక్టర్ అనితా రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పిల్లలు పాడిన పాటలు, నృత్యాలు అతిథులను అలరించాయి. ఈ సందర్భంగా శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, వారి హక్కులను కాపాడటం అందరి బాధ్యత అని అన్నారు, పిల్లలకు నాణ్యతతో కూడిన విద్యా సౌకర్యాలు, ఆరోగ్య సౌకర్యాలు అందించడానికి తను ఎప్పుడు ముందుంటానని తెలిపారు. పిల్లల హక్కులను కాపాడటం లో తను కృషి చేస్తా అని తెలిపారు. పిల్లలకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు స్పెషల్ చిల్డ్రన్స్ మద్య బాలల దినోత్సవం చేసుకోవడం సంతోషంగా ఉందని వీరికి ఎప్పుడు అండగా ఉంటానని తెలిపారు, డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ అన్ని ఎన్. జి. ఓ. కలిసి "అడ్వకసీ ఫోరం" ఏర్పాటు చేసి సమిష్టిగా పిల్లల హక్కులను కాపాడటం,చైల్డ్ ఫ్రెండ్లీ జిల్లా గా మార్చడానికి పని చేస్తున్నమని తెలిపారు, దివ్యాంగుల సేవ విశ్వమానవసేవ అని అందరి పిల్లలలాగానే మానసిక దివ్యాంగులకు ప్రతి హక్కు ఉందని అన్నారు. వాటిని వారికి అందించే బాధ్యత అందరిపై ఉందని అన్నారు. వారి హక్కులకు భంగం కలిగిస్తే జేజే చట్టం ప్రకారం శిక్షార్హులవుతారని అన్నారు. మనం అందమైన బాల్యాన్ని పిల్లలకు బహుమతిగా అందించినప్పుడే నిజమైన బాలల దినోత్సవం అన్నారు. అనంతరం పిల్లలకు స్వేచ్ఛగా, బద్రతతో ఎదిగేందుకు అందరం బాసటగా నిలుస్తామని ప్రతిజ్ఞత చేస్తూ ఆకాశంలోకి బెలూన్స్ ఎగురవేశారు. పిల్లలకు బుక్స్, పండ్లు, స్వీట్లు అందించారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, సుచరిత, వసుధ, హరిత, పిల్లలు తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ అనితా రెడ్డిఅనురాగ్ సొసైటీ చైర్మన్ మరియు కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు

# బీజేపీ సంస్థాగత ఎన్నికల పర్వం

**-2024 మండల స్థాయి సమావేశం**
**-పార్టీ బలోపేతంపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన..**
**-జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**




**నర్సంపేట ఆర్సి,నవంబర్ 14 (తరంగాలు):**
దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల పర్వం-2024 మండల స్థాయి సమావేశం దుగ్గొండి మండల కేంద్రంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై మాట్లాడుతూ మండలంలోని 75శాతం బూత్ లలో కనీసం ఒక్కో బూత్ లో 100 మందికి సాధరణ సభ్యత్వాలు చేపించి, జరుగబోయే పార్టీ సంస్థాగత ఎన్నికలకు మండలాన్ని అర్హత సాధించే విధంగా అందరూ కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. ప్రతీ బూత్ నుండి కనీసం ఇద్దరు క్రియాశీల సభ్యత్వం పొందే విధంగా పని చెయ్యాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. క్రియాశీలం పొందాలనుకునే నాయకులు విడిగా ఒక్కొక్కరు 100 మందికి సాధారణ సభ్యత్వం ఇప్పించి అలాగే 100 రూపాయలు ఆన్లైన్లో చెల్లించి క్రియాశీల సభ్యత్వం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల ఎన్నికల ఇన్చార్జి గడ్డం ఆంజనేయులు, నర్సంపేట కాంటెస్టెడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, పార్లమెంటు కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు చెల్పూరీ రాజు మొకిడ ప్రభాకర్ ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము,యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పల్లకొండ శ్రీను, మండల నాయకులు ఎడ్ల శశిధర్ రెడ్డి,ఏరుకొండ కర్ణాకర్, అన్న లింగన్న,నూతనకంటి శ్రీనివాస్,కదరాబాజీ చిరంజీవి, బొమ్మగాని రమేష్,జిల్లా పట్టణ,నాయకులు,యువ మోర్చ నాయకులు,సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కుటుంబ సర్వే పై అవగాహన కల్పనకు మార్గదర్శకం...

**-బంటు కవిత**



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 14(తరంగాలు)**
బీసీ కులాల వారసత్వం, వారి ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితులను గుర్తించి, వారికి అవసరమైన సంక్షేమ పథకాలు అందించడమే ఈ సర్వే ముఖ్య ఉద్దేశ్యం. ఈ సందర్భంగా ప్రజలు దిగ్భ్రాంతి చెందకుండా, అపోహలు లేకుండా పూర్తిగా సహకరించాలి. అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత అన్నారు ఆమె మాట్లాడుతూఈ సర్వేలో పాల్గొనేందుకు మార్గాలు: 1. ఆఫీసర్లకు సహకరించండి:సర్వే కోసం వచ్చే ఆఫీసర్లకు అవసరమైన వివరాలు ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత. మీ కుటుంబ వివరాలు ఖచ్చితంగా ఇవ్వండి. మీ కులం పేరు గర్వంగా చెప్పండి. 2. కులం గురించి అపోహలు వద్దు కులం చెప్పడం గౌరవనీయమైన విషయం. మన కులం ఆధారంగా సంక్షేమ పథకాలు పొందేందుకు ఇది కీలకం. 3. సంక్షేమ పథకాల నుండి ప్రయోజనం:బీసీ కులాలకు ప్రాముఖ్యమైన పథకాలు కల్పించడానికి ఈ సర్వే సహకరించనుంది. సర్వేలో మీ కులం వివరాలు తప్పక చెప్పకపోతే, మీ హక్కులు కోల్పోయే ప్రమాదం ఉంది. సర్వేలో పాల్గొని మీ కుటుంబ వివరాలు సమర్పించండి. ఇది కేవలం వ్యక్తిగత సమాచార సేకరణ మాత్రమే కాదు, భవిష్యత్తు తరాల కోసం హక్కులను కాపాడే అవకాశం కూడా. ప్రతి బీసీ కుటుంబం తమ హక్కుల కోసం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. సారాంశం: తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుటుంబాల అభివృద్ధి, సమాన హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరు ఈ సర్వేలో పాల్గొనడం అత్యంత అవసరం. కులం చెప్పడంలో సంకోచం వద్దుబీ ఇది గర్వకారణం. ఎలాంటి సందేహాలు లేదా అపోహాలు ఉంటే వెంటనే స్థానిక అధికారులను సంప్రదించండి. మీరు చేసిన ప్రతి చిన్న సహకారం, మీ హక్కుల భద్రతకు బలమైన అడుగు అవుతుంది. అని తెలిపారు.

# సర్వే నిర్వహణ పక్కాగా జరగాలి






-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా...









**నర్సంపేట ఆర్సీ,నవంబర్ 14(తరంగాలు):** సమగ్ర కుటుంబ సర్వేలో ఏ ఒక్క ఇంటిని మినాయించకుండా పక్కాగా సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా నిర్వాహకులకు ఆదేశించారు.గురువారం నర్సంపేట మునిసిపల్ పరిధిలోని 8వ వార్డు లో, ఖానాపూర్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి,రాజకీయ, కుల సమగ్ర కుటుంబ సర్వే ను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గణకులు కుటుంబ వివరాలు నమోదు చేస్తుండగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ ఇంటింటి కుటుంబ సర్వేలో సమగ్ర సమాచారాన్ని సేకరించాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న సర్వేలో ప్రతి ఎన్యూమరేటర్ సగటున 15 ఇండ్ల వివరాలు నమోదు చేయాలని అన్నారు. సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని, వారికి అర్థం అయ్యే విధంగా తెలియజేయాలని సూచించారు.సర్వే నమోదు వివరాలను క్షుణ్ణంగా పర్యవేక్షణ చేయాలని సూపర్వైజర్ లను ఆదేశించారు.లక్ష్యాన్ని నిర్దేశించుకొని విద్యార్థులు ముందుకు సాగాలి నర్సంపేట పర్యటన లో భాగంగా మండలం లోని మహాత్మా గాంధీ జ్యోతిభా పూలే గురుకుల పాఠశాల, ఎస్సి బాలుర వసతిగృహాన్ని కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులకు కల్పిస్తున్న భోజనం, వసతులను పరిశీలించారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ జ్యోతిభా పూలే గురుకుల పాఠశాలఏర్పాటుచేసిన స్ఫూర్తి కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఉత్తమ ఫలితాల కోసం లక్ష్యాన్ని నిర్దేశించుకొని విద్యార్థులు ముందుకు సాగాలని అన్నారు. లక్ష్యంలేని విద్యాభ్యాసం నిష్ప్రయోజనమని స్పష్టం చేశారు. ఆశయ సాధనకోసం ఉన్నతమైన లక్ష్యాలతో ప్రగతిపథంలో పయనించాలని విద్యార్థులకు పిలుపు ఇచ్చారు. వివిధ ప్రశ్నలు సంధిస్తూ విద్యార్థుల నుండి సమాధానం రాబడుతూ డా.సత్య శారదా చేసిన ప్రసంగం అందరినీ అలరించింది.జిల్లా స్థాయి షార్ట్ ఫుట్ లో సిల్వర్ పతకాన్ని సాధించిన రక్షిత విద్యార్థిని కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తు లో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించాలని ఆకాంక్షించారు.సమయపాలన కచ్చితంగా పాటించాలి.....నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఫార్మసీలో ఔషధాలను పరిశీలించారు. ఔషధాలు ఏమైనా కొరత ఉన్నాయాఅని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లను ఉద్దేశించి మాట్లాడుతూ డాక్టర్లు సమయపాలన కచ్చితంగా పాటించాలని, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. వైద్య కళాశాల వైద్య విద్యార్థుల హాస్టల్ గదులను కలెక్టర్ పరిశీలించి బోధన గురించి ఆరా తీశారు. ఆన్లైన్ తరగతులు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్ కలెక్టర్కు తెలుపగా,ఆఫ్లైన్ తరగతులు నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమాల్లో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, సిపిఓ గోవిందరాజన్, డిఆర్డీఓ కౌసల్యాదేవి, ఆర్డీఓ ఉమారాణి, ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్,మండల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి, మునిసిపల్ కమిషనర్ జోనా, తహశీల్దార్లు,ఎంపిడిఓ లు తదితరులు పాల్గొన్నారు.

## జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బంగారుగడ్డ ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు..




**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 14(తరంగాలు)** మొట్టమొదటి.ప్రధానమంత్రి డిస్కవరీ ఆఫ్ ఇండియా, గ్లింప్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ మొదలగు ప్రఖ్యాతగ్రంథాల రచయిత, పంచశీల ఒప్పందకార్యోన్ముఖుడు , దాదాపు 17 సంవత్సరాలపాటు సుదీర్ఘమైన భారతదేశప్రధానిగా పనిచేసి చరిత్రకెక్కి , ఆధునికభారతదేశరూపశిల్పిగా కీర్తించబడి, బాలలందరిచేత పూజ్యచాచాజీ (చాచానెహ్రూ) గా కొనియాడబడిన భారతరత్న డా.పండిట్ జవహర్ లాల్ నెహ్రూజీ 135 వ, జయంతి మిర్యాలగూడ బంగారుగడ్డ పరిషత్ ఉన్నత పాఠశాలలో చాచాజీ చిత్రపటానికి పూలమాలు వేసి సందర్భంగా ఫౌండర్ ఆఫ్. జనయెత్రి డాక్టర్ మునీత్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ,భారతదేశ తొలి ప్రధాని, భారత స్వాతంత్ర్య పోరాట నాయకుడు. పండిత్‌జీ గా ప్రాచుర్యం పొందిన ఈయన రచయిత, పండితుడు, చరిత్రకారుడు కూడా. భారత రాజకీయలలో శక్తివంతమైన నెహ్రూ-గాంధీ కుటుంబానికి ఈయనే మూలపురుషుడు.జాతీయోద్యమంలో పాల్గొని రెండు మార్లు భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షునిగా పనిచేశాడు.సహాయ నిరాకరణోద్యమంలోకి 1919లో రౌలట్ చట్టం అమలులోకి రావడం, జలియన్ వాలాబాగ్ దురంతం జరగడం జవాహర్‌లాల్‌లో పెద్ద పరివర్తనానికి కారణమయ్యాయి. జలియన్ వాలాబాగ్ దురంతాన్ని గురించి నివేదించడానికి ఏర్పరిచిన కాంగ్రెస్ కమిటీకి జవాహర్‌లాల్ సహకరించేందుకు అమృత్‌సర్ సందర్శించాడు. జాతీయబాలలదినోత్సవ శుభాకాంక్షలు పాఠశాలలను పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బంగారు గడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ, వీరనారాయణ వీర రాఘవులు జనార్ధన్ ఎల్లమ్మ రజిని సైదిరెడ్డి వెంకటయ్య లక్ష్మ మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంజీ, మరియు హాజ, గీత, దీప,స్వాతి, మల్లేశ్వరి, మరియు జనయత్రి ఫౌండేషన్ సభ్యులు యాదగిరి,షాహిర్, సుబ్రహ్మణ్యం, ,శ్రీనివాస్ నాగరాజు, ,చైతన్య , అఖిల, సన,మేఘన, జరినా, ఫెరోజా, ,సునీత, శైలజ, చరణ్, రఫీ,సీతారాం నాయక్,సోహైల్ ,లక్ష్మి జి హెచ్ ఎం, వీరనారాయణ, రామ్ సింగ్, వీర రాఘవులు.జనార్ధన్ , ఎల్లమ్మ, రజని, లక్ష్మ, సైదిరెడ్డి, వెంకటయ్య, రాంజీ, కాజా, గీత, దీప, స్వాతి, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు. పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి





-దళారులను ఆశ్రయించి మోసపోకూడదు

-ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య

**వర్దన్నపేట,నవంబర్14(తరంగాలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ వరి ధాన్యాన్ని విక్రయించాలని వర్దన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య కోరారు. గురువారం ఐకేపీ మహిళ సంఘాలు,పిఏసిఎస్ ఆధ్వర్యంలో రామవరం,ల్యాబర్తి,బొక్కలగూడెం, కుమ్మరిగూడెం తండాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు.రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఇది ప్రజా ప్రభుత్వమని అన్నారు.వరంగల్ రైతు డిక్లరేషన్ లో భాగంగా రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు.నాడు రైతులకు లక్ష రుణమాఫీ,నేడు ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదే అని, దేశానికే అన్నం పెట్టే దాన్యగారంగ తెలంగాణ మారుతుందని తెలిపారు.ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు, రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్ర మాలతి రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం, బొక్కలగూడెం, రామవరం,ల్యాబర్తి, కుమ్మరిగూడెం తండా,గ్రామాల స్పెషల్ ఆఫీసర్స్, ఏపీఎం వేణు,గ్రామ పార్టీ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల శ్రేయస్సు కోసమే సహకారవారోత్సవాలు

-రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** రైతుల శ్రేయస్సు కోసమే సహకారవారోత్సవాలు నిర్వహిస్తున్నారని పాల్వంచ సొసైటీ చైర్మన్, డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.71 వ సహకరవారోత్సవాలు సందర్భంగా గురువారం పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో కొత్వాల సహకార జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సహకారవారోత్సవాలు నేటి నుండి ఈ నెల 20 వ తేదీవరకు నిర్వహించనున్నారన్నారు.వారోత్సవాల్లో భాగంగా ఈ సంవత్సరం శ్రీ వికసిత్ భారత్ సాధించడంలో సహకార రంగం పాత్ర పేరిట జరపనున్నారని కొత్వాల అన్నారు. ప్రభుత్వం,రైతులు, కార్మికులు అందరూ సహకార సంఘాలుగా ఏర్పడి, పరస్పర సహకారంతో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నాయని అన్నారు.సహకారవారోత్సవాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు బుడగం రామ మోహనరావు, కనగాల నారాయణరావు,చౌగాని పాపారావు, సామా జనార్దన్ రెడ్డి, మైనేని వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి మధుసూదనరావు, భూక్యా కిషన్, సొసైటీ సీఈఓ జి.లక్ష్మీనారాయణ,సురేందర్ రెడ్డి, లక్ష్మి, శోభారాణి,తదితరులు పాల్గొన్నారు.

## ల్యాబర్తిలో ఘనంగా బాలల దినోత్సవం



వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్ 14 (తరంగాలు )

మన మొదటి భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు పురస్కరించుకొని బాలల దినోత్సవాన్ని ల్యాబర్తి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వేణు కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యకలాపాల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ప్రధాన ఉత్సవం చేసి నెహ్రూ దేశానికి చేసిన సేవలను గూర్చి తెలియజేస్తూ తల్లిదండ్రుల,ఉపాధ్యాయుల మీటింగ్ నిర్వహించి ఆనందకరమైన బాల్యం అందించడంపై చర్చ లో విద్యార్థులు , ఉపాధ్యాయులతో పాటు ప్రధానోపాధ్యాయులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సునీత , రేవతి ఉపాధ్యాయులు మాధురి , వెంకట స్వామి, నాగరాజు, రఘువీర్, వెంకటేశ్వర్లు భూక్య హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆహార అలవాట్లు వ్యాయామం లేకపోవడం వల్లే డయాబెటిస్

### -దయాబెటిక్ డే సందర్భంగా మెడికల్ క్యాంప్



నర్సంపేట ఆర్సీ నవంబర్ 14 (తరంగాలు)

పవన్ నర్సింగ్ హెూమ్ లో డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ మధుమేహం దినోత్సవం సందర్భంగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లెక్కల విద్యా సాగర్ రెడ్డి మాట్లాడుతూ షుగర్ వ్యాధిగ్రస్తులు ప్రతి ఆరు నెలలకు ఒకసారి గుండె,కంటి పరీక్ష,కిడ్నీ, నరాలు,కొలెస్ట్రాల్ పరీక్షలు విధిగా చేపించుకోవాలన్నారు.ప్రపంచంలో ప్రతి నలుగురు వ్యక్తుల్లో ఒకరికి డయాబెటిస్ నిర్ధారణ అవుతుందని పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు కూడా ఈ మధ్యకాలంలో ఎక్కువగా నిర్ధారణ అవుతుందని దీనికి ప్రధాన కారణం ఆహారాలవాట్లు,వ్యాయామం లాంటివి లేకపోవడం,అధిక ఒత్తిడికి గురికావడం,సరిగా నిద్రించకపోవడం కారణమని చిన్నపిల్లల్లో కూడా షుగర్ వ్యాధి వస్తుందని దీనిని నిర్ధారించుటకు ఆధునిక పరీక్షలు వచ్చాయని ఇది తొందర్లో గుర్తించి సరైన చికిత్స తీసుకోకపోతే ప్రాణహాని జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు.గత 20 సంవత్సరాల నుండి పవన్ నర్సింగ్ హెూమ్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా లో ప్రతినెల పలు ప్రాంతాల్లో ఉచితంగా క్యాంపులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.గురువారం రోజు ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా 15 రకాల పరీక్షలు చేసి షుగర్ వ్యాధిగ్రస్తులు మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

## ఐకేపీ సెంటర్ ను పరిశీలించి,రైతుల కష్టాలు తెలుసుకున్న జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్





జనగామ బ్యూరో, నవంబర్ 14(తరంగాలు)

రైతుల కష్టాసుఖాలు తెలుసుకునేందుకు జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ జనగామ వ్యవసాయ మార్కెట్ చేరుకొని,మార్కెట్ పత్తి యార్డులో ఉన్న ఐకెపి సెంటర్ ని సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల కష్టనష్టాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ డీసీపీకీ మార్కెట్లో ఏర్పాట్ల గురించి, తాము కల్పిస్తున్న సౌకర్యాల గురించి, ఐకెపి సెంటర్లో ధాన్యం కొనుగోలు గురించి వివరించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ దామోదర్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ ప్రత్యేక శ్రేణి సెక్రటరీ శ్రీనివాస్, సూపర్వైజర్ శ్రీనివాస్ గారు,ఏ ఇ ఒ అనిల్ ,ఐకెపి సెంటర్ నిర్వాహకులు మరియు రైతులు శ్రీనివాస్ ,రాజు,రమేష్ తదితరులు పాల్గొన్నారు

# అప్పు తీర్చడం లేదని వ్యక్తి పై కత్తితో దాడి

-వ్యక్తి అక్కడిక్కడే మృతి

-సంఘటన స్థలం వద్దకు చేరుకున్న ఏసీపీ భీమ్ శర్మ

-మృతుడి భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు





మృతుడి ఫైల్ ఫోటో

రఘునాధపల్లి, 14నవంబర్,(తరంగాలు)

భారీగా తీసుకున్న అప్పే తన ప్రాణాలకు ముప్పు అవుతుందని అతను ఊహించలేదు. అప్పు విషయంలో మాట మాట పెరిగి వేట కొడవలితో నరుక్కునే స్థాయికి చేరుకుంది. అప్పుగా తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వడం లేదనే సాకుతో ఓ వ్యక్తి పై కత్తితో దాడి చేయగా దాడికి గురైన వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందిన ఘటన జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని ఎల్లారెడ్డిగూడెంలో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన గంపల పరశు రాములు (40) భవన నిర్మాణ రంగంలో తాపీ మేస్త్రిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇదే క్రమంలో ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన పర్వత మహేందర్ తన ఇంటి నిర్మాణం చేపట్టేందుకు పరశురాములుకు పని అప్పజెప్పాడు. పని చేసే సమయంలో మృతుడితో పాటు మృతుడి భార్య సంధ్య పనికి వెళ్లేది. ఇదే క్రమంలో సంధ్య అనారోగ్యానికి గురై ఆసుపత్రికి వెళ్లగా వైద్యులు పరీక్షలు నిర్వహించి ఆమెకు క్యాన్సర్ వ్యాధి సోకినట్టు గుర్తించారు. దీంతో పరశు రాములు తరుచుగా భార్యను ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం అందిస్తున్నాడు. అయినప్పటికి ఆమెకు వ్యాధి నయంకాకపోవడంతో మహేందర్ వద్ద పని చేసిన డబ్బులకు బదులు మరికొన్ని డబ్బులు తీసుకొని పని చేసి అప్పును తీర్చారు. అయినప్పటికి మహేందర్ తరుచుగా పరశురాములును డబ్బులు ఇవ్వమని ఇబ్బందులకు గురిచేస్తు ఉండేవాడు. ఇదే తరహాలో గురువారం రాత్రి సుమారు 12- 45 గంటలకు పరశురాములకు మహేందర్ ఫోన్ చేసి ఇంటికి రమ్మంటు ఫోన్ చేసి ఇష్టం వచ్చిన్నట్లుగా భూతులు తిట్టడంతో పరశురాములు ఆవేశంలో భార్య ఎంత వద్దని వారించిన కూడా వినకుండా మహేందర్ ఇంటికి వెళ్లగా అరే నన్ను కొజ్జ లం.. కొడుక అంటావా అంటూ తన వద్ద ఉన్న కత్తితో పరశురాములు తలమీద బలంగా వేటు వేయడం జరిగింది. దీంతో పరశురాములు స్పృహతప్పి కిందపడిపోగా వెనుకాలే వస్తున్న మృతుడి భార్య, కుమారుడు ఇరుగు పొరుగుకు విషయం తెలిపిన, ఎవ్వరు సమయానికి నిద్రలేవలేదు. అంతటితో మహేందర్ ఊర్కోక కత్తితో పరశురాములు తల, మెడపై విచక్షణ రహితంగా నరకడంతో అతను అక్కడిక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పంచనామ నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించి గ్రామంలో ఎలాంటి గొడవలు జరుగకుండా తగు జాగ్రతలు తీసుకున్నారు. మృతుడి భార్య పిర్యాదు మేరకు మహేందర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్ తెలిపారు. కాగా స్టేషన్ ఘన్పూర్ ఎసిపి భీమ్ శర్మ సైతం చేరుకొని సంఘటన స్థలాన్ని చేరుకొని హత్య జరిగిన తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ పోలీసులకు తగు సూచనలు చేశారు.

# విద్యార్థులే దేశ భవిష్యత్ నిర్మాతలు





-ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ



ఆందోల్ ,నవంబర్ 14(తరంగాలు)

ఆందోళ్‌లోని ప్రభుత్వ గురుకుల పాఠశాల, గర్ల్స్ జూనియర్ కాలేజీలో జరిగిన టెంత్(10వ )జోనల్ లెవల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిణులకు మంత్రి బహుమతులు అందజేశారు. స్టూడెంట్స్‌తో కబడ్డి ఆడి వారిని మంత్రి ఉత్సాహపరిచారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...

పిల్లలు,విద్యార్థులే దేశ భవిష్యత్ నిర్మాతలు అని,అందరికీ చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. అమ్మాయిలు అధైర్యం, అభద్రతకు గురికాకూడదు. కాన్ఫిడెంట్‌గా అన్నిరంగాల్లో ముందుకెళ్లాలి. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా,స్వతంత్రంగా జీవించాలన్నారు. గేమ్స్, స్పోర్ట్స్‌లో పాల్గొన్న విద్యార్థిణులందరికీ నా అభినందనలు. గెలుపొందిన విద్యార్థిణులకు శుభాకాంక్షలు. ఆటల్లోనైనా, జీవితంలోనైనా గెలుపోటములు సహజం అని, స్పోర్టీవ్‌గా తీసుకుని ముందుకెళ్లాలి. మరోసారి ఆడి గెలిచేందుకు శక్తిని కూడదీసుకుని సాధన చేయాలి. ఇప్పుడు చదువుల్లో పడి క్రీడలను నిర్లక్షం చేస్తున్నారు.

కానీ, విద్యతో పాటు కల్చర్, స్పోర్ట్స్ కూడా చాలా ముఖ్యం. ప్రతి స్టూడెంట్ తమకు నచ్చిన ఆటలు ఆడాలి. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు ఫిజికల్‌గా, మెంటల్‌గా స్ట్రాంగ్‌గా ఉంటారు.

పోటీతత్వాన్ని అలవర్చుకుంటారు. ఒత్తిడిని తట్టుకునే శక్తిని, లీడర్‌షిప్ క్వాలిటీస్‌ను సంపాదించుకుంటారు. ఇవన్నీ ఇప్పటి జీవన విధానంలో చాలా అవసరం. జీవితంలో ఎదగటానికి ఎంతగానో ఉపయోగపడుతాయి. అమ్మాయిలు చదువుల్లో, ఆటల్లో రాణించడంతో పాటు సామాజిక, సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక, సమకాలిన అంశాలపై అవగాహన కలిగి ఉండాలి. అకాడమిక్ బుక్స్‌తో పాటు, చరిత్రకు సంబంధించిన పుస్తకాలు కూడా చదవాలి. మీ స్కూల్‌లో లైబ్రరీ ఏర్పాటు చేస్తాం. అన్ని బుక్స్ అందజేస్తాం. మీకు కావాల్సిన ప్రతి సౌకర్యాన్ని కల్పిస్తాం. ప్రతి స్టూడెంట్ లైబ్రరీకి వెళ్లాలి. మీకు నచ్చిన పుస్తకం చదవాలి. తల్లిని, తండ్రిని, గురువులను జీవితాంతం మరవకూడదని మన కల్చర్ చెబుతోంది. మీరంతా దాన్ని పాటించాలి. మీ స్కూల్‌ను, కాలేజీని మీరు ఓన్ చేసుకోవాలి. ఈ సమాజంలో మీరు కూడా భాగమేనని గుర్తుంచుకోవాలి. మీరు ఎదిగిన తర్వాత సమాజానికి మీ వంతు సాయం చేయాలని సూచించారు.

# అఖిల భారత సహకార వారోత్సవాలను ప్రారంభించిన టీజీ క్యాబ్ చైర్మన్ రవీందర్ రావు





**హైదరాబాద్, నవంబర్ 14(తరంగాలు)**
భారత ప్రథమ ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ప్రతి యేటా నిర్వహిస్తున్న సహకార వారోత్సవాల్లో భాగంగా హైదరాబాద్ టీజీక్యాబ్ ప్రధాన కార్యాలయం లో 71వ జాతీయ సహకార వారోత్సవాలను తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు ప్రారంభించి సహకార జెండాని ఎగురవేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వికసిత్ భారత్ నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర అనే నినాదంతో ఈ సహకార ఉద్యమం శతాబ్దానికి పైగా విస్తరించి ప్రపంచంలోనే అతిపెద్ద సామాజిక ఆర్థిక ప్రయత్నాలలో ఒకటిగా ఉద్భవించింది, వికసిత్ భారత్ యొక్క దృక్పథాన్ని సహకారం చేయడంలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తూ 71 అఖిలభారత



సహకార వారంగా జరుపుకుంటున్నామని,సహకార సంఘాల కృషిని ప్రోత్సహిస్తూ వాటి అభివృద్ధికి కొత్త మార్గాలను అన్వేశించడానికి ఈ వేదిక ముఖ్యమైనదని, ఔత్సాహికతను పెంపొదిస్తూ సమగ్ర అభివృద్ధికి ప్రోత్సాహకం ఇవ్వడం,మరియు జీవనోపాధిని సృష్టించడం ద్వారా సహకార సంస్థలు అందరికీ మెరుగైన భవిష్యత్తును నిర్మిస్తాయని,భారత దేశం 8.5 లక్షలకు పైగా నమోదిత సహకార సంఘాలకు నిలయంగా ఉంది. దాదాపు 28 కోట్ల మంది సభ్యులకు ప్రాతినిధ్యం వహిస్తూ అభివృద్ధి చెందిన దేశంగా మారే దిశగా భారత ప్రయాణంలో సహకార రంగాన్ని కీలక శక్తిగా మార్చింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీజీఎం జ్యోతి, జీఎం సురేఖ,ఎంఆర్ శ్రీనివాస్,సుజాత, యూనియన్ నాయకులు విజయ్, కృష్ణమూర్తి, డిజిఎం లు, ఏజిఎంలు,బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

-కాకతీయ స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం..

-కృషి,పట్టుదల,క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏదీ ఉండదు

-ప్రధానోపాధ్యాయులు గొడిశాల శ్రీనివాస్







**వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్ 14 (తరంగాలు)**
కృషి,పట్టుదల,క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏదీ ఉండదని ప్రధానోపాధ్యాయులు గొడిశాల శ్రీనివాస్ విద్యార్థులకు సూచించారు. గురువారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని కాకతీయ స్కూల్లో బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్బంగా పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల యాజమాన్యం గొడిశాల శ్రీనివాస్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం గొడిశాల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని క్రమశిక్షణ,పట్టుదలతో చదవాలన్నారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా బోధించడం వలన వారిలో క్రమశిక్షణ,సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు పెంపొందించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు ఉన్నారు.

# ఓరుగల్లుకు తలమానికం కాళోజి కళా క్షేత్రం

-తుది మెరుగులు దిద్దుకుంటూ ప్రారంభానికి సిద్ధం

-వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

-వైస్ చైర్మన్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి పరిశీలించిన కుడా ఛైర్మన్ ఇనగాల



**వరంగల్ ప్రతినిధి, నవంబర్14(తరంగాలు)**
హైదరాబాద్ కు తీసిపోనట్టు ఓరుగల్లుకు తలమానికంగా కాళోజి కళా క్షేత్రం నిలవబోతుందని కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అన్నారు. గురువారం హన్మకొండ జిల్లా కేంద్రంలో తుది మెరుగులు దిద్దుకుంటున్న కాళోజీ కళాక్షేత్రం ప్రారంబానికి సిద్దం చేయాలని కుడా వైస్ చైర్మన్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో సందర్శించి అధికారులు నిమగ్నమై త్వరలో సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం ఉన్నందున పనుల్లో వేగం పెంచి పూర్తి చేయాలని అధికారులని ఆదేశించారు. ఈ సందర్భంగా కళాక్షేత్రంలోని ఆడిటోరియం,ఫ్యాబ్రికేషన్,ఆర్ట్ గ్యాలరీ తదితర అభివృద్ధి పనులను పరిశీలించి వాటికి పురోగతికి సంబందించిన వివరాలను శాఖల అధికారులతో పాటు నిర్మాణ సంస్థ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా త్వరలో ప్రారంభం ఉన్నందున చర్యలు చేపట్టాలని సూచించారు. కళాక్షేత్ర పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు తనకు తెలియ చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కుడా అధికారులు సిపిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పొగాకు స్వాధీనపరచుకున్న పోలీసులు



**నర్సంపేట ఆర్సీ,నవంబర్ 14 (తరంగాలు)**
నర్సంపేట పట్టణంలోని శాంతినగర్ కు చెందిన గుల్లపెల్లి రమేష్ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్నాడని నమ్మదగిన సమాచారం మేరకు నర్సంపేట ఎస్సైలు రవికుమార్,అరుణ్ సిబ్బందితో రమేష్ ఇంటిని తనిఖీ చేయగా తన వద్ద 33,990 రూపాయల విలువ గల పొగాకు ఉత్పత్తులు కలవు. వెంటనే ఇద్దరు సాక్షుల సమక్షంలో పంచనామ నిర్వహించి,వాటిని స్వాధీనపరచుకొని గుల్లపెల్లి రమేష్ పై కేసు నమోదు చేశారు. నర్సంపేట పట్టణంలో ఎవరైనా పేకాట,గంజాయి, పిడిఎస్ బియ్యం,పొగాకు ఉత్పత్తులు,సంబంధిత రవాణా వంటి చట్ట వ్యతిరేకమైన పనులు చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నర్సంపేట టౌన్ సిఐ రమణమూర్తి తెలిపారు.

## మత్స్యకారులకు నాణ్యమైన చేప పిల్లలు పంపిణీ చేయాలి..

-మత్స్య శాఖ అధికారులు, కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన

-మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బిఎల్ఆర్



**అడవిదేవులపల్లి, నవంబర్ 14(తరంగాలు)**
మత్స్యకారులకు నాణ్యమైన చేప పిల్లలు పంపిణీ చేయాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బిఎల్ఆర్ మత్స్య శాఖ అధికారులు, కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం అడవిదేవుల పల్లి టైల్ ఫాండ్ రిజర్వాయర్ నందు చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ హాజరై రిజర్వాయర్ లో చేపపిల్లను వదిలారు. అనంతరం చేప పిల్లలలో నాణ్యత లేదని గ్రహించి వెంటనే చేప పిల్లలు వదలకుండా నిలిపివేయాలని ఆదేశించారు. అనంతరం మత్స్య శాఖ అధికారులతో, కాంట్రాక్టర్ తో మాట్లాడుతూ చేప పిల్లలలో నాణ్యత లేదని అలాగే చిన్న పిల్లలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మత్స్య కారులకు అండగా ఉండేందుకు చాప పిల్లలను విడుదల చేసే కార్యక్రమాలు నిర్వహిస్తుంటే మీరు ఇలా నాణ్యత లేని చేపలను విడుదల చేయడం వలన ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. ఇది రైతు ప్రభుత్వం , అధికారులు ఇలా నిర్లక్ష్యం చేసి రైతులకు నష్టం జరిగేలా చేయకూడదని అన్నారు. తక్షణమే చేప పిల్లలు అన్నింటిని రిటన్ పంపించి నాణ్యమైన చేప పిల్లలు తెప్పించి మరో రోజు కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, సీనియర్ నాయకుడు స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు,బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## లయోలా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



**పర్వతగిరి, నవంబర్14(తరంగాలు):**
పర్వతగిరి మండల కేంద్రం లోని ప్రముఖ విద్యాలయమైన లయోలా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. భారతదేశ తొలి ప్రధాని పండి జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయులై తమ ప్రతిభ పాటవాలతో తరగతులను నిర్వహించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలో పాల్గొన మన సంస్కృతి సాంప్రదాయాలను ఆచార్య వ్యవహారాలను ప్రతిబింబించే ప్రదర్శనలతో అలరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు ప్రత్యేక వస్త్రధారణలతో సభస్థలి కళకళలాడింది. కోలా బిక్షపతి విద్యార్థులు,విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు నైతిక విలువలు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అభ్యసించాలని విద్య ఒక్కటే మనల్ని సమాజంలో ఉన్నత స్థానంలో నిలబెట్టిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పడెంట్ చంపక వల్లి ధనరాజ్ గోపిదాస్,సదానందం,వలసల మురుడెశ్వర కవిత,రామ, మంజుల పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.